**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 | సంచిక : 103 | శుక్రవారం, 12 జూలై, 2024 | RNI NO: APTEL16151 | పేజీలు : 8 | వెల: రూ.2


## సిరిసిల్లకు పవర్‌లూమ్ క్లస్టర్ తీసుకురండి



- కేంద్ర మంత్రిగా మీకు వచ్చిన అవకాశాన్ని వాడుకోండి
- బండి సంజయ్‌కి కేటీఆర్ లేఖ
- రాహుల్.. రేవంత్..
- ఇద్దరిలో ఎవరు సన్నాసి? అదానీపై ద్వంద్వ వైఖరి ఎందుకు?
- రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించిన బీఆర్ఎస్ నేత

## ఇన్నాళ్లకు నేతన్నలు గుర్తొచ్చారా?

- పదేళ్లు అధికారంలో ఉండి ఏం చేశారు
- సిరిసిల్లలో ఆత్మహత్యలను ఆపలేదేం?
- పవర్‌లూంలు మూతపడేలా చేసింది మీరు
- కాదా.. కేటీఆర్‌కు బండి సంజయ్ కౌంటర్
- టీటీడీ వీరప్పన్ వారసుల చేతిలో ఉండేది
- ఎర్రచందనం దొంగలను వదిలేది లేదు
- తిరుమలలో మీడియాతో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి





## హైదరాబాద్ అభివృద్ధికి మీరేం చేశారు?

### కిషన్‌రెడ్డిపై పొన్నం ప్రభాకర్ ఆగ్రహం

### కేటీఆర్ వల్లే భూకబ్జాలని మండిపాటు

హైదరాబాద్, జూలై 11 : సీఎం రేవంత్ రెడ్డి పాలనలో హైదరాబాద్ అనాథలా మారిందంటూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ అభివృద్ధికి బీజేపీ, కిషన్ రెడ్డి ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ సర్కారుతో అంటకాగి, కేంద్రం నుంచి సాయం అందించకుండా నిర్లక్ష్యం చేసిన కిషన్ రెడ్డి మాటలు విడ్డూరంగా ఉన్నాయన్నారు. ఎంపీగా, పర్యాటక శాఖ మంత్రిగా హైదరాబాద్ అభివృద్ధికి కిషన్ రెడ్డి ఎలాంటి

(మిగతా 2వ పేజీలో)

# బీఆర్ఎస్ ఓట్లు బదిలీ వల్లే బీజేపీకి సీట్లు

- కాంగ్రెస్‌కు 14 సీట్లు వస్తాయని అనుకున్నాం
- బీజేపీ, బీఆర్ఎస్ కుమ్మక్కుతో ఎనిమిదే వచ్చాయి
- ఉత్తర తెలంగాణలో హిందుత్వ, మోదీ ప్రభావం
- కురియన్ కమిటీకి వెల్లడించిన కాంగ్రెస్ అభ్యర్థులు



హైదరాబాద్, జూలై 11 : బీఆర్ఎస్ ఓట్లు.. బీజేపీకి బదిలీ కావడం వల్లే లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఆశించిన స్థాయిలో సీట్లు రాలేదని ఏఐసీసీ నియమించిన కురియన్ కమిటీ ఎదుట పార్టీ అభ్యర్థులు స్పష్టం చేశారు. 14 నుంచి 15 సీట్లు వస్తాయనుకున్నామని, ఎన్నికలకు కొన్ని రోజుల ముందు బీజేపీతో బీఆర్ఎస్ కుమ్మక్కు కావడంతో 8 సీట్లకే పరిమితం కావాల్సి వచ్చిందన్నారు. అసెంబ్లీ ఎన్నికలతో పోలిస్తే లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓటింగ్ ఏ మాత్రం తగ్గలేదని వివరించారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెసకు 39.74 శాతం ఓట్లు వస్తే.. లోక్‌సభ ఎన్నికల్లో 40.1 శాతం ఓట్లు వచ్చాయని గుర్తు చేశారు. తెలంగాణలో ఆశించిన మేర ఎంపీ సీట్లు రాకపోవడంపై నిజనిర్ధారణ కోసం ఏఐసీసీ నియమించిన కురియన్ కమిటీ.. గురువారం గాంధీ భవన్‌లో సమావేశం నిర్వహించింది. లోక్‌సభ ఎన్నికల్లో పార్టీ తరపున పోటీ చేసిన అభ్యర్థుల నుంచి అభిప్రాయాలు నమోదు చేసింది. అయితే, కమిటీని కలిసిన వారంతా బీఆర్ఎస్, బీజేపీ కుమ్మక్కు వల్లే ఓడిపోయామని ఏకాభిప్రాయం వ్యక్తం చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎసకు 37.35 శాతం ఓట్లు వస్తే, లోక్‌సభ ఎన్నికల కల్లా అది 16.68 శాతానికి పడిపోయిందని వివరించారు. అదే సమయంలో బీజేపీ ఓట్ల శాతం 14.15 నుంచి 35.08కు పెరిగిందని వెల్లడించారు. బీజేపీ కంటే కాంగ్రెసకు 5శాతం ఎక్కువ ఓట్లు వచ్చినా... బీజేపీతో సమానంగా 8 సీట్లే వచ్చాయని గుర్తు చేశారు. బీజేపీ అభ్యర్థులు గెలిచిన ఏడు చోట్ల బీఆర్ఎసకు డిపాజిట్లు దక్కకపోవడం.. ఆ పార్టీలు కుమ్మక్కు అయ్యాయనడానికి నిదర్శనమన్నారు. కాగా, అసెంబ్లీ ఎన్నికలు బీఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్ అన్నట్టుగా జరగ్గా.. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ వర్సెస్ బీజేపీ అన్నట్టుగా నడిచాయని ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెసను రెండో స్థానానికి పరిమితం చేయాలన్న కుట్రతో బీఆర్ఎస్, బీజేపీ కలిసి పని చేశాయని ఆరోపించారు. ఈ మేరకు అభిప్రాయాన్ని కమిటీకి వినిపించినట్లు తెలిపారు.

### సీఎం రేవంత్‌ను కలిసిన కురియన్ కమిటీ

కురియన్ కమిటీ సభ్యులు పీజే కురియన్, రఖిబుల్ హుసేన్ గురువారం సీఎం రేవంత్‌ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి.. వారికి శాలువా కప్పి సన్మానించారు.



## 16 రాష్ట్రాల సీఎస్‌లకు సుప్రీం కోర్టు సమన్లు

### జాబితాలో ఏపీ, తమిళనాడు, బెంగాల్, ఢిల్లీ తదితర రాష్ట్రాలు

న్యూఢిల్లీ, జూలై 11: న్యాయాధికారుల పెన్షన్లు, ఇతర రిటైర్‌మెంట్ ప్రయోజనాలకు సంబంధించిన అంశంలో సీఎసలు, ఆర్థిక శాఖ కార్యదర్శులకు సుప్రీం కోర్టు నోటీసులు జారీ చేసింది. రెండో జాతీయ జ్యుడీషియల్ పే కమిషన్ సిఫారసు(ఎసఎన్‌జేపీసీ)లను అమలు చేయనందున 16 రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులు, ఆర్థిక శాఖ కార్యదర్శులు తమ ఎదుట హాజరు కావాలని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్, జస్టిస్ జేబీ పార్ధీవాలా,

(మిగతా 2వ పేజీలో)

# పాలనను పరుగులు పెట్టిస్తాం: చంద్రబాబు

- ఉత్తరాంధ్రకు నేనున్నా..
- పోలవరం పూర్తయితే కరువే ఉండదు..
- రూ.800 కోట్లతో ఎడమ కాలువ పనులు
- సూపర్ 6 అమలులో రాజీ లేదు..
- స్టీల్ ప్లాంటు తెలుగువాడి ఆత్మగౌరవం
- యూటర్న్ తీసుకున్నానని నాపై దుష్ప్రచారం..
- వాజపేయి టైంలోనే ప్రైవేటీకరణను అడ్డుకున్నా..: సీఎం
- ఉత్తరాంధ్రలో సీఎం సుడిగాలి పర్యటన..
- పోలవరం ఎడమ కాలువ పరిశీలన
- భోగాపురం విమానాశ్రయం సందర్శన..
- విశాఖ మెడ్‌టెక్ జోన్‌కు అనక సీఐఐ ప్రతినిధులతో భేటీ





## గ్రామీణ రోడ్లకు మహర్దశ

- రూ.4976 కోట్లతో 7213 కి.మీ. రహదారులు
- గత ప్రభుత్వంలో బిల్లుల చెల్లింపుల్లో జాప్యం
- అందుకే గ్రామీణ ప్రాంతాల్లో కుంటుపడిన పురోగతి
- మ్యాచింగ్ గ్రాంట్ తగ్గించేలా కేంద్రాన్ని కోరతాం
- ఏఐఐబీ అధికారుల సమీక్షలో ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

## హైదరాబాద్ అభివృద్ధికి మీరేం చేశారు?

పథకాలు మంజూరు చేయలేదని ఆరోపించారు. హైదరాబాద్‌ను స్మార్ట్‌సిటీ చేయలేదని, అమృత్ పథకం నుంచి ఒక్క రూపాయి తేలేదని మండిపడ్డారు. బీజేపీపై ఒత్తిడి తీసుకొచ్చి నిధులు తీసుకురాలేకపోయిన కేటీఆర్ హైదరాబాద్ కోసం మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించనట్టుగా ఉందని పొన్నం విమర్శించారు. హైదారాబాద్‌లో భూకబ్జాలు, అక్రమ నిర్మాణాలకు కేటీఆరే కారణమని మంత్రి పొన్నం ఆరోపించారు.



## 16 రాష్ట్రాల సీఎస్‌లకు సుప్రీం కోర్టు సమన్లు

జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం ఆదేశాలిచ్చింది. ఎస్ఎన్‌జేపీసీ సిఫారసులను అమలు చేయాలంటూ ఇప్పటికే ఏడుసార్లు ఆదేశాలిచ్చామని, ఆగస్టు 20 నాటికి ఎస్ఎన్‌జేపీసీ సిఫారసులను అమలు చేసి 23వ తేదీన న్యాయస్థానం ఎదుట ఆ అధికారులు హాజరుకావాలని, ఈ ఆదేశాలను అమలు చేయకుంటే కోర్టు ధిక్కరణ కింద పరిగణిస్తామని పేర్కొంది. ఈజాబితాలో ఏపీ, పశ్చిమబెంగాల్, చత్తీసగఢ్, ఢిల్లీ, అసోం, అరుణాచల్‌ప్రదేశ్, నాగాలండ్, మిజోరాం, హిమాచల్‌ప్రదేశ్, కేరళ, మేఘాలయ, మధ్యప్రదేశ్, తమిళనాడు, మణిపూర్, ఒడిసా, రాజస్థాన్ సీఎస్‌లు, ఆర్థిక శాఖ కార్యదర్శులు ఉన్నారు.

## ఇన్నాళ్లకు నేతన్నలు గుర్తొచ్చారా?

**పదేళ్లు అధికారంలో ఉండి ఏం చేశారు**


**సిరిసిల్లలో ఆత్మహత్యలను ఆపలేదేం?**

**పవర్‌లూంలు మూతపడేలా చేసింది మీరు కాదా.. కేటీఆర్‌కు బండి సంజయ్ కౌంటర్**

**టీటీడీ వీరప్పన్ వారసుల చేతిలో ఉండేది**

**ఎర్రచందనం దొంగలను వదిలేది లేదు**

**తిరుమలలో మీడియాతో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి**



హైదరాబాద్/సిరిసిల్ల, జులై 11 : "ఇన్నాళ్లకు సిరిసిల్ల చేనేత కార్మికులు గుర్తుకొచ్చారా..? పదేళ్లు అధికారంలో కొనసాగిన మీరు ఎందుకు నేతన్నల సమస్యలు పరిష్కరించలేదు..? మీ హయాం నుంచి చేనేత కార్మికుల ఆకలి చావులు కొనసాగుతున్నది నిజం కాదా..?" అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను నిలదీశారు. ఈ మేరకు గురువారం కేటీఆర్ రాసిన బహిరంగ లేఖకు సంజయ్ కౌంటర్ ఇచ్చారు. "రాష్ట్రంలో పదేళ్లు మీరే అధికారంలో ఉన్నారు. మీరే డిఫ్యాక్టో సీఎంగా వ్యవహరించారు. 15 ఏళ్లుగా సిరిసిల్లలో మీరే ప్రాతినిధ్యం వహిస్తున్నా.. అక్కడ నేతన్నల ఆకలిచావులు కొనసాగుతూనే ఉన్నాయి. వారి సంక్షేమం కోసం మీరు చేసిందేమిటి..? బతుకమ్మ చీరల ఆర్డర్లు ఇచ్చి బకాయిలు కూడా చెల్లించకుండా పవర్ లూం సంస్థలు మూతపడేలా చేసింది మీరు కాదా..? రాష్ట్రంలోని చేనేత కార్మికుల కోసం ప్రధాని మోదీ వరంగల్‌లో కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్‌ను మీ హయాంలోనే ఏర్పాటు చేసిన సంగతి మరచిపోయారా..? రాష్ట్ర పాలకుల వైఫల్యం వల్లే నేడు నేతన్నలు సంక్షోభంలో ఉన్నారని ఒప్పుకున్నందుకు సంతోషం. సిరిసిల్ల నేతన్నలు సంక్షోభం నుండి గట్టెక్కేందుకు నా శాయశక్తులా ప్రయత్నిస్తున్నా" అని సంజయ్.. కేటీఆర్‌కు రాసిన లేఖలో స్పష్టం చేశారు.

**టీటీడీ వీరప్పన్ వారసుల చేతిలో ఉండేది**

తిరుమల: టీటీడీ గతంలో వీరప్పన్ వారసుల చేతిలో ఉందని, ఇకపై ఎర్రచందనం దొంగలను వదిలే ప్రసక్తి లేదని కేంద్ర మంత్రి బండి సంజయ్ హెచ్చరించారు. కుటుంబ సభ్యులతో కలిసి గురువారం ఉదయం తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఆయన ఆలయం ముందు మీడియాతో మాట్లాడారు. గత పాలకులు అక్రమ దందాలతో శ్రీవారి ఆస్తిని కొల్లగొట్టే ప్రయత్నం చేశారని అన్నారు. కాగా, సంజయ్ జన్మదినం సందర్భంగా గురువారం ప్రధాని మోదీ, సీఎం రేవంత్ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. సంజయ్ నివాసానికి రేవంత్ పుష్పగుచ్ఛం, గ్రీటింగ్స్ పంపించారు. ఉప రాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌కర్, కేంద్ర మంత్రి అమిత్‌షా ఫోన్ చేసి సంజయ్‌కి శుభాకాంక్షలు తెలిపారు.

# గ్రామీణ రోడ్లకు మహర్దశ

**రూ.4976 కోట్లతో 7213 కి.మీ. రహదారులు**

**గత ప్రభుత్వంలో బిల్లుల చెల్లింపుల్లో జాప్యం**

**అందుకే గ్రామీణ ప్రాంతాల్లో కుంటుపడిన పురోగతి**


**మ్యాచింగ్ గ్రాంట్ తగ్గించేలా కేంద్రాన్ని కోరతాం**

**ఏఐఐబీ అధికారుల సమీక్షలో ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్**



అమరావతి, జూలై 11 : గ్రామాలకు రహదారుల అనుసంధానంపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తేనే ప్రగతి సాధ్యమని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. గురువారం విజయవాడలోని క్యాంపు కార్యాలయంలో ఏషియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకు(ఏఐఐబీ) అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.4976 కోట్ల నిధులతో 7213 కిలోమీటర్ల రోడ్ల నిర్మాణానికి సిద్ధం చేసిన ప్రతిపాదనలకు చురుగ్గా కార్యరూపం ఇవ్వాలని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. గ్రామాల్లో రహదారుల నిర్మాణం వల్ల పేదరిక నిర్మూలనతో పాటు సామాజిక, ఆర్థిక ప్రయోజనాలు మెరుగవుతాయనే విషయాన్ని అందరం గుర్తుంచుకోవాలన్నారు. గ్రామీణ రహదారుల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వ సహకారాలు మరింత కోరదామని చెప్పారు. ఈ సందర్భంగా బ్యాంకు అధికారులు మాట్లాడుతూ 250కి మించి జనాభా కలిగిన ప్రతి గ్రామానికీ రహదారులు అనుసంధానం చేయాల్సిన అవసరముందని తెలిపారు. 2018-19 ఆర్థిక సంవత్సరంలో మొదలైన ఈ ప్రాజెక్టు ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో నాణ్యతతో కూడిన రహదారుల నిర్మాణం సాధ్యపడుతుందని, నెలకు రూ.200 కోట్లతో రహదారుల నిర్మాణం చేపడితే ఈ ప్రాజెక్టులో అద్భుతమైన పురోగతి ఉంటుందని తెలిపారు. అందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ.75 కోట్ల మ్యాచింగ్ గ్రాంట్ సమకూరిస్తే బ్యాంకు రూ.125 కోట్ల రుణం మంజూరు చేస్తుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో బిల్లుల చెల్లింపులో జాప్యం జరిగిందని బ్యాంకు అధికారులు పవన్ కల్యాణ్‌కు వివరించారు. దీనిపై ఆయన స్పందిస్తూ.. అందువల్లే గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల నిర్మాణ ప్రక్రియ కుంటుపడిందన్నారు. ఈ సమస్యను పరిష్కరిస్తే గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు నాణ్యతతో కూడిన రహదారులు అందుబాటులోకి వచ్చేవని, తద్వారా గ్రామీణాభివృద్ధి సాధ్యపడేవన్నారు. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ రహదారి ప్రాజెక్టు ద్వారా రహదారుల నిర్మాణం, నిర్వహణ సక్రమంగా సాగేలా చూడాల్సిన బాధ్యత తాము తీసుకుంటామన్నారు. పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం పనుల్లో పారదర్శకతను ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో సమీక్షించేందుకు ప్రత్యేక పోర్టల్ అభివృద్ధి చేయాలన్నారు. ప్రజల నుంచి సలహాలు, సూచనలు స్వీకరించేందుకు వీలుగా ఆ పోర్టల్‌లో ప్రత్యేక కాలమ్ పొందుపరచాలన్నారు. ఈ ప్రాజెక్టులో రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చాల్సిన 30 శాతం మ్యాచింగ్ గ్రాంట్‌ను 10 శాతానికి తగ్గించే విధంగా అవసరమైన మార్పులు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరతామన్నారు. సమావేశంలో ఏఐఐబీ అధికారులు పర్వాద్ అహ్మద్, అశోక్‌కుమార్, శివరామకృష్ణ శాస్త్రి, పంచాయతీరాజ్ ఇంజనీర్ ఇన్ చీఫ్ బాలూ నాయక్, ఏపీఆర్‌పీ అధికారులు సీవీ సుబ్బారెడ్డి, పీవీ రమణ పాల్గొన్నారు.

# పాలనను పరుగులు పెట్టిస్తాం: చంద్రబాబు



విజయనగరం, జూలై 11 : ఏపీని నంబర్‌వన్‌గా నిలపాలన్నదే తన ప్రధాన లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఉత్తరాంధ్రకు పోలవరం ప్రాజెక్టు వరమని.. ఇది పూర్తయితే ఈ ప్రాంతంలో కరువనేదే ఉండదని తెలిపారు. వంశధార, కృష్ణా, గోదావరి, పెన్నా నదులను అనుసంధానం చేస్తే రాష్ట్రంలోనే కరువు ఉండదన్నారు. జగన్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఆగిన పోలవరం ఎడమ ప్రధాన కాలువ పనులను రూ.800 కోట్లతో పూర్తిచేస్తామని ప్రకటించారు. టెండర్ల ప్రక్రియను ఆలస్యం చేయకుండా వెంటనే ప్రారంభించాలని జల వనరుల శాఖ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన ఉత్తరాంధ్ర పర్యటనలో సుడిగాలి పర్యటన చేశారు. మొదట అనకాపల్లి జిల్లా ఎస్.రాయవరం మండలం దార్లపూడిలో ఎడమ కాలువకు సంబంధించిన 6, 7, 8 ప్యాకేజీ పనుల ఫొటో ప్రదర్శనను తిలకించారు. అనంతరం అక్విడెక్ట్ వద్దకు వెళ్లి ఆగిన కాలువ పనులను పరిశీలించారు. తర్వాత భోగాపురం విమానాశ్రయానికి వెళ్లి పనులను పరిశీలించారు. తర్వాత విశాఖ వచ్చి స్టీల్ ప్లాంటు సమీపానున్న మెడ్‌టెక్ జోన్‌ను సందర్శించి రెండు కొత్త కంపెనీలను ప్రారంభించారు. దార్లపూడిలో ప్రజలనుద్దేశించి మాట్లాడు తూ సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదట పోలవరాన్ని సందర్శించానని గుర్తుచేశారు. దార్లపూడిలో కాలువ పనులు 72 శాతం వరకూ టీడీపీ హయాంలోనే పూర్తయ్యాయన్నారు. నాడు ఎక్కడ ఆగిపోయాయో ఇప్పుడూ అక్కడే ఉన్నాయని.. పోలవరాన్ని వైసీపీ ప్రభుత్వం గోదావరిలో కలిపేసిందని మండిపడ్డారు. ఎడమ కాలువ 214 కిలోమీటర్లకుగాను 93 కిలోమీటర్లు పూర్తిచేస్తే 2.20 లక్షల ఎకరాలకు సాగునీరు అందించవచ్చున్నారు. అర్ధాంతరంగా నిలిచిన ఈ పనులకు రూ.800 కోట్లు ఖర్చవుతుందన్నారు. ఈ పనులు పూర్తయితే అనకాపల్లి జిల్లాలో లక్ష ఎకరాలకు సాగునీరు అదనంగా అందుతుందన్నారు. వీలైనంత త్వరగా ఈ పనులు పూర్తిచేసేందుకు టెండర్ల ప్రక్రియ ప్రారంభించాలని అధికారులను ఆదేశించామన్నారు. పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం ద్వారా 2,500 కూసెక్కుల నీటిని తీసుకొచ్చి అనకాపల్లి జిల్లా ప్రజలకు అందిస్తే జన్మ ధన్యమవుతుందని తెలిపారు. వీటితో పాటు ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టు పనులు కూడా పూర్తయితే అనకాపల్లి జిల్లాలో 2.80 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పథకాన్ని పరుగులు పెట్టించి ఈ ప్రాంత ప్రజలకు సాగు, తాగునీరు అందిస్తామని తెలిపారు. వైసీపీ అసమర్థ, అస్తవ్యస్త పాలనతో రాష్ట్రం దివాలా తీసిందని ముఖ్యమంత్రి ధ్వజమెత్తారు. విశాఖ స్టీల్ ప్లాంటు విషయంలో యూటర్న్ తీసుకున్నానని కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని చంద్రబాబు మండిపడ్డారు. దాని విషయం ఏం చేయాలో తమకు స్పష్టమైన ఆలోచన ఉందన్నారు. వాజపేయి ప్రధానిగా ఉన్నప్పుడే దీని ప్రైవేటీకరణకు ప్రయత్నాలు జరిగితే అడ్డుకున్నానన్నారు. తెలుగోడి ఆత్మగౌరవమైన స్టీల్ ప్లాంటును కాపాడే బాధ్యత తీసుకుంటామన్నారు. వైసీపీ నాయకులు ఆర్థిక ఉగ్రవాదులుగా మారి విశాఖను దారుణంగా దోచుకున్నారని.. భూము లు కొట్టేయాలని తీవ్ర ప్రయత్నాలు చేశారని ధ్వజమెత్తారు.

**ఒక్కొక్కటిగా అమలు..**

ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమ లు చేస్తున్నామని.. వాటిపై రాజీలేదని చంద్రబాబు తేల్చిచెప్పారు. 'ఇప్పటికే ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నాం. మొదటి సంతకం మెగా డీఎస్సీపై చేశా. ల్యాండ్ టైటిలింగ్ యాక్టును రద్దు చేశాం. ఉచిత ఇసుక విధానం అమల్లోకి తెచ్చాం. స్కిల్ డెవలప్‌మెంట్‌పై దృష్టిపెట్టి వివరాలు సేకరిస్తున్నాం. నాతో పాటు ప్రధాని మోదీ, పవన్ కల్యాణ్ ఇచ్చిన హామీలను ప్రజలు నమ్మారు కాబట్టే అఖండ విజయం చేకూర్చారు. ఏపీ ని నంబర్‌వన్‌గా నిలపాలన్నదే నా ముందున్న ప్రధాన లక్ష్య ం. నార్త్ కొరియాలో కిమ్ ఆ దేశ ప్రజలు నవ్వినా, ఏడ్చినా శిక్షిస్తాడు. అలాగే ఐదేళ్లుగా ఏపీలో కూడా కిమ్ ఒకరు పాలించారు' అని వ్యాఖ్యానించారు. మొన్నటి ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో కూటమి నేతలను గెలిపించిన జిల్లాల్లో తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల తర్వాత అనకాపల్లే ఉందని గుర్తుచేశారు. గెలిచామనే ధీమాగా ఉండకుండా ప్రజా పాలనే ముఖ్యంగా ముందుకు వెళ్లాలని సూచించారు.

**రెడ్ కార్పెట్లు వేసి డబ్బు వృథా చేయొద్దు**

గతంలో తాను ఎన్నికల ప్రచారానికి వచ్చినప్పుడు ప్రజ లు దిగులుగా ఉండేవారని, ఇప్పుడు అందరిలో ఆనందం కనిపిస్తోందని చంద్రబాబు అన్నారు. సభా ప్రాంగణంలో రెడ్ కార్పెట్లు వేశారని, ఇకపై ఎక్కడ సభలు జరిగినా కార్పెట్‌లు వేసి డబ్బు వృథా చేయొద్దని అధికారులకు హితవు పలికారు. ఇకముందు కార్పెట్లకు డబ్బు వృథా చేస్తే చర్యలు తప్పవన్నారు. సీఎంగా బాధ్యతలు చేపట్టాక తొలిసారిగా అనకాపల్లి జిల్లా పర్యటనకు వచ్చిన చంద్రబాబునాయుడుకు ఎస్.రాయవరం మండలం దార్లపూడిలో ఘన స్వాగ తం లభించింది. స్పీకర్ అయ్యన్నపాత్రుడు, హోం మంత్రి వంగలపూడి అనిత, జల వనరుల మంత్రి నిమ్మల రామానాయుడు, అనకాపల్లి ఎంపీ సీఎం రమేశ్, ఎమ్మెల్యేలు కొణతాల రామకృష్ణ(అనకాపల్లి), పంచకర్ల రమేశ్‌బాబు (పెం దుర్తి), సుందరపు విజయ్‌కుమార్(యలమంచిలి), ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు పుష్పగుచ్ఛాలు అందించారు.

**పాలన పరుగులు పెట్టాలి మాది పొలిటికల్ గవర్నెన్స్..**

**నాట్ బ్యూరోక్రటిక్ గవర్నెన్స్: చంద్రబాబు**

రాష్ట్ర ప్రజలు టీడీపీ కూటమి ప్రభుత్వంపై పెట్టుకున్న ఆశలు నెరవేర్చేందుకు వీలుగా పాలన పరుగులు తీయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. తాను 1995లో మొదటిసారి సీఎంగా ఉన్నప్పుడు మాదిరిగా పాలనలో వేగం ఉంటుందని ఇప్పటికే ప్రకటించానని, అందుకు తగిన విధంగా అధికారులు పనిచేయాలని సూచించారు. గురువారం రాత్రి విశాఖపట్నం ఎయిర్‌పోర్టులో విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాల ఎంపీలు, శాసనసభ్యులు, శాసన మండలి సభ్యులు, అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. 'మా ప్రభుత్వం పొలిటికల్ గవర్నెన్స్ తప్ప బ్యూరోక్రాటిక్ గవర్నెన్స్ కాదు. ప్రజాప్రతినిధులు, ప్రజల సూచనలు సలహాలకు ప్రాధాన్యం ఉంటుంది. ముఖ్యమంత్రిని సంతోషపరిచేలా వ్యవహరించవద్దు. ప్రజలకు మేలు చేసేలా పనిచేయాలి. మాకు రెడ్ కార్పెట్ వద్దు. మాది సామాన్యంగా పాలన చేసే ప్రభుత్వం. సమర్థ పాలన మా విధానం. నిబంధనలకు లోబడే పాలన ఉంటుంది. అధికారులు అదే తీరులో పనిచేయాలి. వైసీపీ ప్రభుత్వంలో అనేక విధ్వంసాలు సృష్టించి ప్రజలను, ప్రత్యర్థి పార్టీల నేతలను ఇబ్బందిపెట్టినా.. వారిపై ప్రతీకారం తీర్చుకోవడం మా విధానం కాదు. అభివృద్దే ఏకైక ఎజెండాగా పనిచేస్తాం' అని తేల్చిచెప్పారు.

# కేంద్ర మంత్రిగా మీకు వచ్చిన అవకాశాన్ని వాడుకోండి

**బండి సంజయ్‌కి కేటీఆర్ లేఖ రాహుల్.. రేవంత్..**

**ఇద్దరిలో ఎవరు సన్నాసి? అదానీపై ద్వంద్వ వైఖరి ఎందుకు?**

**రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించిన బీఆర్ఎస్ నేత**



సిరిసిల్ల/హైదరాబాద్, జూలై 11 (ఆంధ్రజ్యోతి): ప్రధాని మోదీని ఒప్పించి సిరిసిల్లకు మెగా పవర్‌లూం క్లస్టర్‌ను తీసుకొచ్చేందుకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కృషి చేయాలని సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. ఈసారి కేంద్ర బడ్జెట్‌లో పవర్‌లూం క్లస్టర్‌ను ప్రకటించేలా ప్రభుత్వాన్ని ఒప్పించాలని కోరారు. కేంద్రమంత్రిగా సిరిసిల్ల నేతన్నలకు సేవ చేసేందుకు ఇదే సరైన సమయమని గుర్తించాలని కోరారు. గురువారం బండి సంజయ్‌కి కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు. పదేళ్లుగా కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉందని, సంజయ్ ఈ ప్రాంత ఎంపీగా ఐదేళ్ల క్రితం నుంచి ఉన్నా.. నేతన్నలకు నిరాశే ఎదురైందని తెలిపారు. సిరిసిల్ల ప్రాంతానికి మెగా పవర్ లూమ్ క్లస్టర్‌ను తీసుకొచ్చేందుకు తాను ఎన్ని ప్రయత్నాలు చేసినా కేంద్రం నుంచి స్పందన లేదని కేటీఆర్ పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి సిరిసిల్లలో మళ్లీ నేతన్నల ఆత్మహత్యలు మొదలయ్యాయని, ఉపాధి లేక కార్మికులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని కేటీఆర్ పేర్కొన్నారు. కేంద్రం సిరిసిల్లలో మెగా పవర్‌లూమ్ క్లస్టర్ ఏర్పాటు చేస్తే ఇక్కడి నేతన్నల కష్టాలు కొంతమేర తీరతాయని, ఆత్మహత్యలు లేని సిరిసిల్లను చూసే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

**డైరీలో పోలీసుల పేర్లు.. ఎవరినీ వదిలిపెట్టం**

అధికారం దక్కించుకోవడం కోసమే నిరుద్యోగ యువత, విద్యార్థులను వాడుకున్న రాహుల్ గాంధీ, రేవంత్‌రెడ్డి.. ఈ ఇద్దరిలో ఎవరు సన్నాసి..? సమాధానం చెప్పాలని కేటీఆర్ అన్నారు. హైదరాబాద్‌లో బీఆర్ఎస్‌వీ నాయకులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రోద్బలంతో నిరుద్యోగులు, విద్యార్థి నాయకులు, జర్నలిస్టులపై పోలీసులు చేస్తున్న దాడులను విద్యార్థి నాయకులు తమ డైరీలో నమోదు చేసుకుంటున్నారని, తాము అధికారంలోకి వచ్చాక ఎవరినీ వదిలిపెట్టబోమని కేటీఆర్ హెచ్చరించారు. ఢిల్లీ చుట్టూ రాజకీయ చక్కర్లు కొట్టడంపై ఉన్న శ్రద్ధ.. చిక్కుల్లో కొట్టుమిట్టాడుతున్న హైదరాబాద్‌పై లేకుంటే ఎలాగని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కేటీఆర్ ఎక్స్ వేదికగా ప్రశ్నించారు. మహారాష్ట్రలో అదానీ విద్యుత్ సంస్థలపై నిరసన తెలిపే కాంగ్రెస్.. తెలంగాణలో అదానీకి విద్యుత్ సంస్థలను అప్పగించాలని చూస్తోందని ఈ ద్వంద్వ వైఖరి ఎందుకో రాహుల్ వివరించాలని ప్రశ్నించారు.




## ప్రముఖ న్యాయవాది మృతి నివాళి అర్పించిన మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్

జనసముద్రం న్యూస్, జూలై 11, మరిపెడ మండలం:మండలంలోని నిలుకృతి గ్రామానికి చెందిన ప్రముఖ న్యాయవాది తొట్టి జానకి రాములు గురువారం ఆకస్మికంగా మృతి చెందారు. ఆయన మృతికి డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్, జిల్లా గ్రంథాలయం సంస్థ మాజీ చైర్మన్ గుడి పూడి నవీన్ రావు, పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు దిగజర్ల శ్రీనివాస్, స్థానిక మాజీ సర్పంచ్ గుడిపూడి శ్రీనివాసరావులు సంతాపం వెలిబుచ్చి ఆయన పార్థివ దేహం పై పూలమాల వేసి నివాళి అర్పించారు. న్యాయవాద వృత్తిలో ఆయన చేసిన పనితీరు విశేషమైనది అన్నారు.





## చొప్పదండి పట్టణంలో ఘనంగా బండి సంజయ్ జన్మదిన వేడుకలు

చొప్పదండి(జనసముద్రం న్యూస్):కరీంనగర్ లోకసభ సభ్యులు కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలు బిజెపి చొప్పదండి పట్టణ శాఖ అధ్యక్షులు బత్తిని ప్రశాంత్ ఆధ్వర్యంలో స్థానిక ఎన్టీఆర్ చౌరస్తాలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎంపీటీసీ సింగిరెడ్డి కృష్ణారెడ్డి, బీజేపి జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ మాట్లాడుతూ బండి సంజయ్ కుమార్ రాష్ట్రంలోని అత్యంత ప్రజాదరణ ఉన్న నాయకుడని తెలంగాణలో బిజెపిని ఊరురా వాడవాడలా విస్తరింపజేయడంలో బండి సంజయ్ కుమార్ ఎనలేని కృషి జరిపారని అందుకే నేడు రాష్ట్రమంతా బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకుంటున్నారని అన్నారు. కరీంనగర్ గడ్డ పైన పివి నరసింహారావు ఏవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి దేశ ప్రధాని అయ్యారో బండి సంజయ్ కుమార్ కూడా అలాగే విజయ శిఖరాల అధిరోహిస్తారని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు రాజన్నల రాజు, బీజేపీ పట్టణ ప్రధానకార్యదర్శి చిల్ల శ్రావణ్, మంచికట్ల మల్లేష్, మొగిలి సారయ్య మంద శ్రీరామ్, గుండేటి శివకృష్ణ,చల్ల అనూష్, తాడురి శివకృష్ణ,తాడురి రామక్రిష్ణ,వడ్లురి సుధాకర్, జిట్ట కుమార్, మేడిచెలిమి చంద్రయ్య , అనుమాండ్ల రాజశేఖర్, ఏడవెల్లి రాజారాం, బొడిగే గంగరాజు, జగిరీ రాజేందర్, స్వర్గం కళ్యాణ్, సాగర్, ఆదిత్య, ఆకాష్, రాజు, పవన్, సుమన్, పొన్నాల అజయ్ గుండ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ వసతిగృహం లో వైద్య శిభిరం

జనసముద్రంన్యూస్:లక్షెట్టిపేట:జూలై 11:మండలం లోని వెంకట్రావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సతీష్ కుమార్ ఆద్వర్యంలో పట్టణంలోని బిసి బాయ్స్ హాస్టల్ లో గురువారం నాడు వైద్య శిభిరం నిర్వహించారు. ఈ వైద్య శిభిరం లో విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, సీజనల్ వ్యాధుల నివారణ పై అవగాహన కల్పించి, జ్వరపీడితుల నుండి రక్త నమూనాలు సేకరించి ల్యాబ్ కు పంపి వారికి మందులను అందజేశామని తెలిపారు. ఈ శిభిరం లో హెచ్ ఈ ఓ లక్ష్మణ్ స్వామి, హాస్టల్ వార్డెన్ పెండెం శ్రీహరి, ఎం ఎల్ హెచ్ పి మౌనిక , హెల్త్ అసిస్టెంట్ లు యం.ఏ.గఫూర్, ఇసాక్ అహ్మద్, ఏఎన్ఎం చిలకమ్మ మరియు ఆశావర్కర్స్ పాల్గొన్నారు.



## గోర్ బంజారా వాచకరణి" పుస్తకాన్ని ఆవిష్కరించిన మంత్రి: జూపల్లి కృష్ణారావు

జనసముద్రం చిన్నంబావి /జులై 11మూడ కృష్ణ చవాన్ రచించిన "గోర్ బంజారా వాచకరణి" పుస్తకాన్ని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణా రావు ఆవిష్కరించారు. రవీంద్రభారతిలో నిర్వహించిన పుస్తకావిష్కరణ కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు గారు మాట్లాడుతూ.. భారతదేశంలో 560కి పైగా భాషలు ఉండగా, భారత రాజ్యాంగం గుర్తించిన భాషలు 22 ఉన్నాయని, అయితే లిపి లేని భాషలూ ప్రజల వాడుకలో ఉన్న భాషలు మరెన్నో ఉన్నాయని అన్నారు. అలాంటి వాటిలో బంజారా భాష కూడా ఎంతో ప్రాధాన్యత కలిగి ఉందని, బంజారా భాషకి వ్యాకరణాన్ని రచించడం ద్వారా ఆ భాషకి శాస్త్రీయతను తీసుకువచ్చే ప్రయత్నం రచయిత మూడ కృష్ణ చవాన్ చేసారని మంత్రి ప్రశంసించారు. గతంలో ఆయన బంజారా భాషలో భగవద్గీతని రచించి బంజారా భాషలో కూడా గొప్ప సాహిత్యం రావడానికి కారణం అయ్యారని కొనియాడారు. ఈరోజు "గోర్ బంజారా వాచకరణి" అనే పేరుతో బంజారా భాషా వ్యాకరణ గ్రంధాన్ని భాషా సాంస్కృతిక శాఖ ముద్రించడం సంతోషంగా ఉందన్నారు.తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి దిశానిర్దేశంలో అట్టడుగున ఉన్న సాంస్కృతిక సంపదను వెలికి తీసే ప్రయత్నం చేస్తున్నదని, ఆ క్రమంలోనే ఈరోజు ఎన్నెన్నో చరిత్రకు తెలియని విషయాలను పుస్తక రూపంలో, డాక్యుమెంటరీ రూపంలో సాంస్కృతిక శాఖ ద్వారా నిర్మిస్తూ ప్రచురిస్తూ వస్తున్నామని, ఈ పుస్తకం కూడా బంజారా భాష ఔన్నత్యాన్ని, వ్యాకరణాన్ని సులభంగా తెలియజేసే గ్రంథం అవుతుందని పేర్కొన్నారు. ఇదే కోవలో రాబోయే కాలంలో సాంస్కృతిక శాఖ ద్వారా మరిన్ని గ్రంధాలని ప్రచురించే ప్రయత్నం చేస్తామని చెప్పారు. రచయితని శాలువాతో సత్కరించి అభినందించారు.ఈ పుస్తకావిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ మామిడి హరికృష్ణ పాల్గొన్నారు.

## ఆంక్షలు పేరుతో నిండా ముంచిన కాంగ్రెస్ సర్కార్ రైతులను మోసం చేసిన ముఖ్యమంత్రి, రేవంత్ రెడ్డి

### ఏలూరి నాగేశ్వరరావు

బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ మధిర జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర జులై 11, ఈరోజు ఖమ్మంలో బీజేపీ అధ్యర్యంలో జరిగే రైతు దీక్ష లో పాల్గొని కాంగ్రెస్ సర్కార్ మోసాలను ఎండగట్టిన బీజేపీ నాయకులు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానుఫ్యాస్టులో ఎటువంటి ఆంక్షలు ప్రకటించకుండా రెండు లక్షల రుణమాఫీ కచ్చితంగా చేస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు ఆంక్షలు పేరుతో ప్రతి రైతును మోసం చేస్తున్న రేవంత్ రెడ్డి సర్కార్,రైతులను మోసం చేయడానికి కాంగ్రెస్ సర్కార్ పుట్టింది, కాంగ్రెస్ అంటేనే మోసం ఈరోజు ప్రజాభిప్రాయాలు పేరుతో సీజన్ స్టార్ట్ అయి రెండు నెలలు పూర్తికావస్తున్న రైతులకు రెండు లక్షలు రుణమాఫీ, రైతు భరోసా ను ఎగగొట్టడానికి ప్రజాభిప్రాయం పేరుతో కాలయాపన చేస్తుంది ఈ కాంగ్రెస్ సర్కార్, ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించే ముందు ఆలోచించలేదా! రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఏంటి అని! రైతులను మోసం చేస్తున్న రేవంత్ రెడ్డిని అరెస్టు చేయాలి, మోసం చేసేవాడు ఎంత పెద్దవాడైనా ఎంత పెద్ద స్థాయిలో ఉన్నా నిందితుడే ఇప్పటికైనా మనసు మార్చుకొని వెంటనే రైతు భరోసా రైతు రుణమాఫీని మేనిఫెస్టోలో ప్రకటించిన ప్రకారం ప్రతి ఒక్క రైతుకు అమలు చేయాలి చిన్న రైతు పెద్ద రైతు అనే తేడాలు చూపించి రైతుల్లో సిచ్చు పెడుతున్న కాంగ్రెస్ పార్టీ రైతుల మరియు ప్రజా వ్యతిరేక పార్టీ కాంగ్రెస్ ను న్యాయం చేసేవరకు ప్రశ్నిస్తూనే ఉంటాము,



## నల్లగండ్ల హుడా కాలనీ లో నెలకొన్న సమస్యలకు శాశ్వత పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటాం జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి , గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి

జన సముద్రం కూకట్ పల్లి ప్రతినిధి, జులై 11శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధి లోని నల్లగండ్ల హుడా కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు కాలనీ లో ఉన్న పలు సమస్యలు మరియు చేపట్టవలసిన అభివృద్ధి కార్యక్రమాలు గురించి జీహెచ్ఎంసీ అధికారులు మరియు కాలనీ వాసులతో కలిసి పాదయాత్ర నిర్వహించిన శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి ,గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి . ఈ సందర్భంగా తమ కాలనీ లో భూగర్భడ్రైనేజీ పైప్ లైన్ ,సీసీ రోడ్డు, ఇంటర్నల్ కనెక్టింగ్ రోడ్స్,మంచి నీళ్లు మరియు విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. అనంతరం తమ కాలనీలో ఉన్న పార్క్ స్థలంలో ఓపెన్ జిమ్, చిల్డ్రన్స్ పార్క్, క్రీడా ప్రాంగణం,కమ్యూనిటీ హాల్ మరమ్మత్తులు ,ఏర్పాటుకు కృషి చేయాలని కోరుతూ జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి ,గచ్చిబౌలి డివిజన్ కార్పొరోటర్ గంగాధర్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు.దీంతో అక్కడే ఉన్న అధికారులకు ఆయా సమస్యల పరిష్కారం కోసం కావాల్సిన ప్రణాళికలు రూపొందించాలని జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి ఆదేశించారు.ఈ సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పర్చే దిశగా పని చేస్తున్నామన్నారు. పక్కా ప్రణాళికతో భవిష్యత్తులో జనాభాకు అనుగుణంగా మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామన్నారు.సమస్యలను ఒక్కొకటిగా అధిగమిస్తూ శాశ్వత పరిష్కారం చూపుతున్నామని అన్నారు. అభివృద్ధి పనులకు నిధుల కొరత లేకుండా ఆదర్శవంతమైన గచ్చిబౌలి డివిజన్ ను తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ప్రతీ బస్తీ, కాలనీల్లో కోట్ల నిధులు వెచ్చించి మంచినీరు, రోడ్లు, కరెంటు వంటి సౌకర్యాలు కల్పిస్తున్నామని అన్నారు.ఎటువంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకోని రావాలని ప్రజలను



కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ రజినీకాంత్ రెడ్డి,డి ఈ. విశాలాక్షి, రంగారెడ్డి జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షుడు హనుమంతు నాయక్, నల్లగండ్ల హుడా కాలనీ అధ్యక్షులు జలేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు రంజిత్ పూరి, కోశాధికారి దొర బాబు, ప్రధాన సలహాదారుడు భారత్ ,కార్యదర్శి సుందర్ లాల్, సంయుక్త కార్యదర్శి కృష్ణ మూర్తి, నల్లగండ్ల హుడా కాలనీ వాసులు, కాశీనాథ్,సురేష్,ఆకాశ్ పూరీ, విశ్వనాథ్, సుందర్ లాల్,దివాకర్,రవి చాగంటి, రాజా రెడ్డి,రవి నేత, శ్రీ హర్ష, భార్గవ్, దొరబాబు, అర్జున్ రావు, మూర్తి, విశ్వనాథం, , హర్ష,జోన్స్, భార్గవ్ సీనియర్ నాయకులు నర్సింగ్ నాయక్,రమేష్, రంగస్వామి, మురళీ, నర్సింగ్ రావు,స్థానిక నేతలు ,పెద్దసంఖ్యలో పాల్గొన్నారు



## ఓజో పరిశ్రమలో చెలరేగిన మంటలు

యాదాద్రి భువనగిరి జిల్లా జూలై.11,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ భూదాన్ పోచంపల్లి మండలం దోతిగూడెంలోని ఓజో పరిశ్రమంలో బుధవారం రాత్రి మంటలు చెలరేగాయి.ఈ పరిశ్రమలో విత్తనాలకు సంబంధించిన ప్రొడక్షన్ తయారవుతుంది.అగ్నిమాపక సిబ్బంది పరిశ్రమ దగ్గరకు చేరుకొని మంటలు అదుపు తీసుకొచ్చారు. షార్ట్ సర్క్యూట్ వల్ల ఈ ప్రమాదం జరిగిందని సుమారు రూ.30 కోట్ల ఆస్తి నష్టం జరిగినట్లు పరిశ్రమ సిబ్బంది తెలిపారు.

## కూకట్ పల్లి సర్కిల్ హైదర్ నగర్ డివిజన్ పరిధిలో ఉన్నటువంటి



జన సముద్రం కూకట్ పల్లి ప్రతినిధి, జులై 11అంబీర్ చెరువులో (ప్రగతి నగర్ చెరువులో) కూకట్ పల్లి డిప్యూటీ కమిషనర్ ఆదేశాలతో కూకట్ పల్లి జోన్ సీనియర్ ఎంటమాలజిస్ట్ ఎంటమాలాజీ సూపర్వైజర్ డి. నరసింహులు సిబ్బందితో కలిసి వర్షాకాలం నేపథ్యంలో దోమల నివారణలో భాగంగా దోమల లార్వాల్ కంట్రోల్ కోసం ఎం ఎల్ ఓ ఆయిల్ బాల్స్ అంబీర్ చెరువులోని (ప్రగతి నగర్ చెరువులోని) వదలడం జరిగింది ఈ కార్యక్రమంలో అంబిర్ లేక్ వాకర్స్ అసోసియేషన్ మెంబర్స్ గరికపాటి సాంబశివరావు మరియు అశోక్ మరియు శ్రీనివాస కాలనీ లోని ద నెక్స్ట్ అపార్ట్మెంట్ స్థానికులు బ్రహ్మయ్య మరియు సోషల్ వెల్ఫేర్ మెంబర్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు




## జగన్నాథ రథయాత్రలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు. పాల్గొనడం జరిగింది,

జనసముద్రం కూకట్ పల్లి ప్రతినిధి, జులై 11 కూకట్ పల్లి ఫతేనగర్ డివిజన్ పరిధిలోని జింకల వాడ, సమతా నగర్ లో హీరా పంచమి సందర్భంగా నిర్వహించే జగన్నాథ రథ యాత్రలో కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించి, తదనంతరం జరిగినటువంటి అన్నదాన కార్యక్రమంలో అక్కడికి విచ్చేసినటువంటి భక్తులకు స్వయంగా వడ్డాన చేసి స్వామివారి సేవలో పాల్గొన్నారు, అనంతరం వారు మాట్లాడుతూ ఈ జగత్ ను ఏలే జగన్నాథుడు ప్రపంచంలో ఉన్న ప్రాణకోటిని దయతలిచి, అనుక్షణం రక్షిస్తూ, సుఖసంతోషాలను ప్రసాదించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబిసి మోర్చ నాయకులు రామ్మోహన్, అసెంబ్లీ ఓబిసి మోర్చ కన్వీనర్ సతీష్ గౌడ్ ఫతేనగర్ డివిజన్ నాయకులు యాదగిరి, రమేష్, తులసి రామ్, భాస్కర్, సుకృత్ తదితరులు పాల్గొన్నారు.

## నివాళులర్పించిన జిల్లా కాంగ్రెస్ నాయకులు అయితం కోదండ రామారావు గారు



మధిర మండల పరిధిలోని దెందుకూరు గ్రామంలో మాజీ వార్డ్ మెంబర్ బొడ్డు ప్రసాద్ గారు అనారోగ్యంతో మృతి చెందగా వారి నివాసానికి వెళ్లి మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించిన జిల్లా కాంగ్రెస్ నాయకులు అయితంలికోదండ రామారావు గారు అనంతరం బొడ్డు ప్రసాద్ గారి కుటుంబాన్ని ఓదార్చి.. ధైర్యంగా ఉండాలని సూచించి.. వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సీనియర్ కాంగ్రెస్ నాయకులు అయితం ప్రసాద్లిగారు పగిడిపల్లి బాబు పగిడిపల్లి వెంకటేశ్వర్లు పగిడిపల్లి సంజీవయ్య. పగిడిపల్లి.డేవిడ్ పగిడిపల్లి ప్రభాకర్ రావు పగిడిపల్లి మాధవరావు గొల్లమందల పుల్లయ్య పగిడిపల్లి కిషోర్ మరియు పగిడిపల్లి ప్రభాకర్ మేకల కరుణాకర్ మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## భువనగిరి సమస్యల పరిష్కారానికి కృషి

### -మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు

యాదాద్రి భువనగిరి జిల్లా జూలై.11,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ భువనగిరి మున్సిపాలిటీలో డయల్ యువర్ మున్సిపల్ చైర్మన్ కార్యక్రమం ద్వారా భువనగిరి మున్సిపాలిటీలోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు గురువారం పేర్కొన్నారు.భువనగిరి మున్సిపల్ కమిషనర్ రామానుజుల రెడ్డి,అధికారులతో కలిసి డయల్ యువర్ మున్సిపల్ చైర్మన్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా నగర ప్రజల నుంచి పలు సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు



## నీట్ యూజీ పరీక్షల లీక్ పై విచారణ:18 కీ వాయిదా

జన సముద్రం కూకట్ పల్లి ప్రతినిధి, జులై 11హైదరాబాద్ :జులై 11దేశవ్యాప్తంగా సంచలన కలిగించిన నీట్-యూజీ (2024) పరీక్ష పేపర్ లీక్పై సుప్రీంకోర్టు విచారణ మరోసారి ఈరోజు వాయిదా వేసింది. తొలుత దీనిపై శుక్రవారమే విచారణ చేపడతామని చెప్పినప్పటికీ.. సొలిసిటర్ జనరల్ అభ్యర్థన మేరకు వాయిదాను పొడిగించింది. తదుపరి విచారణను జులై 18కి వాయిదా వేస్తున్నట్టు తెలిపింది. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (%చీూ%), కేంద్ర ప్రభుత్వం అందించిన అఫిడవిట్లు అందరు పిటిషన్దారులకు ఇంకా చేరలేదని వెల్లడించింది...



## అభివృద్ధి ప్రదాతకు పలు ఆహ్వానాలు, వినతులు

జన సముద్రం కూకట్ పల్లి ప్రతినిధి, జులై 11కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు అభిమానులు సంక్షేమ సంఘాల సభ్యులు ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ని కలిసి పలు ఆహ్వానాలు, వినతిపత్రాలు అందజేశారు. దీనిపై ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ సానుకూలంగా స్పందించారు.

## నూతి శ్రీకాంత్ గౌడ్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన పొట్టోల శ్యామ్ గౌడ్



యాదాద్రి భువనగిరి జిల్లా జూలై.11,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ బీబీనగర్:–తెలంగాణ రాష్ట్ర బీసీ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన నూతి శ్రీకాంత్ గౌడ్ ను గురువారం హైదరాబాదులోని ఆయన కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



## వనమహోత్సవం కార్యక్రమంలో మొక్కలు నాటిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

జన సముద్రం కూకట్ పల్లి ప్రతినిధి, జులై 11

జి.ఎచ్.ఎం.సి వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా 124 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ ప్రధాన రహదారిలో మొక్కలు నాటే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డివిజిన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న వనమహోత్సవం కార్యక్రమంతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలని పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగ్యస్వాములు కావాలని సూచించారు. భావితరాలకు మనమిచ్చే ఆస్తి స్వచ్ఛమైన పర్యావరణమే అని అన్నారు. వనమహోత్సవంలో నాటిన మొక్కలను పరిరక్షించాల్సిన బాధ్యతను అధికారులు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సమ్మారెడ్డి, అనిల్ రెడ్డి, శివరాజ్ గౌడ్, పాండుగౌడ్, భాస్కర్ రెడ్డి, నాగేషగౌడ్, పోశెట్టిగౌడ్, కాజామియా, రాజుగౌడ్, ఉమేష్, రాజ్యలక్ష్మి, మధులత, అరుణ, పుట్టం దేవి, సౌందర్య, లక్ష్మీ, సరిత.జి.ఎచ్.ఎం.సి అధికారులు యు బి డి సూపర్వైజర్ నాగ రాణి, మల్లేష్, సుధాకర్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల ఖాళీలను భర్తీ చేయాలి

ఖానాపూర్ నియోజకవర్గం జూలై 11 (జనసముద్రం న్యూస్):– ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు బోధించడంలో ఉపాధ్యాయులను భర్తీ చేయాలి. ఖానాపూర్ నియోజకవర్గంలోని 8 మండలాల గ్రామాలలో ఉన్న ఉపాధ్యాయుల ఖాళీలను, ఆ మండల విద్యాధికారి ఉపాధ్యాయులను భర్తీ చేయాలి. విద్యార్థులకు బోధన చేయుటలో ప్రభుత్వ పాఠశాలలో బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయుల స్థానంలో మరొక ఉపాధ్యాయులను ఆ మండల విద్యాధికారి నియమించాలి. ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు లేకపోవడంతో ప్రైవేట్ స్కూల్ వైపు విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను మళ్లిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువు నేర్పుతున్న ఉపాధ్యాయులలో, ఒక ఉపాధ్యాయుడు బదిలీపై వెళ్లిన మిగతా ఉపాధ్యాయులతో యధావిధిగా బోధన కొనసాగుతుందని, ప్రభుత్వ పాఠశాలలో చదివించే విద్యార్థుల తల్లిదండ్రులు గ్రహించాలి. స్పందించి జిల్లా విద్యాధికారి 18 మండలాల గ్రామాలలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల ఖాళీలను భర్తీ చేసి, విద్యార్థుల బోధించడంలో ఉపాధ్యాయులను భర్తీ చేయాలి.





## బీబీనగర్ లో రిజర్వేషన్ కౌంటర్ పునః ప్రారంభం

యాదాద్రి భువనగిరి జిల్లా జూలై.11,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండల కేంద్రంలోని రైల్వే స్టేషన్లో టికెట్ బుకింగ్ రిజర్వేషన్ కౌంటర్ 2022లో ఎత్తివేశారు.దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితిని స్థానిక కాంగ్రెస్ నాయకులు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే రైల్వే అధికారులతో మాట్లాడి పునః ప్రారంభించారు.రైల్వే స్టేషన్ లో రిజర్వేషన్ ప్రక్రియను పునః ప్రారంభించిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ నాయకులు కాసుల ఆంజనేయులు గౌడ్,తాజా మాజీ ఎంపీటీసీ గోలి నరేందర్ రెడ్డి,తాజా మాజీ మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు ఎండి.అక్బర్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పంజాల పెంటయ్య గౌడ్,మాజీ ఉపసర్పంచ్ ఎండి.దస్తగిరి,మాజీ వార్డు సభ్యులు బెండే ప్రవీణ్,టంటం రాఘవేందర్,పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఉప్పలంచి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు ఘన సన్మానం

### గ్రామమాజీ సర్పంచ్ కొంపెల్లి సుజాత



జనసముద్రం మునగాల ప్రతినిధి: జూలై 11మునగాల: మండలపరిధిలోని కలకోవ గ్రామంలో ప్రాథమిక పాఠశాల కలకోవ, నందు గత 14 సంవత్సరాలుగా పాఠశాలలో పనిచేసి బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులను ఘనంగా గ్రామమాజీసర్పంచ్ కొంపెల్లి సుజాత వీరబాబుగౌడ్, మాజీఎంపీటీసీ సభ్యులు గన్న భవాని నరసింహారావు ఆధ్వర్యంలో గ్రామప్రజలు ఉపాధ్యాయులను ఘనంగాసన్మానించారు,ఈసంర్భగా గ్రామమాజీ సర్పంచ్ కొంపెల్లి సుజాత వీరబాబు గౌడ్, మాట్లాడుతూ, పాఠశాలలో గత 14,12, 2,సంవత్సరాలుగాపనిచేసిన ఉపాధ్యాయులు వై. విక్రమ్ రెడ్డి, వై.సుభాష్ చంద్రబోస్, ఎస్ రాములు,పాఠశాలఅభివృద్ధికి ఎంతో కృషిచేసి,పిల్లలసంఖ్యను పెంచారు,పిల్లలకు మోడల్ స్కూల్లో సీట్లువచ్చేటట్టుగా వారికి సరైనటువంటి విద్యను అందించి అత్యధిక సీట్లు సాధించిన పాఠశాల అంటే కలకోవ గ గుర్తింపు తెచ్చారు, వారిసేవలను మరువలేమని కొనియాడారు,వారిస్థానంలో వచ్చిన ఉపాధ్యాయులకు స్వాగతం పలికారు,ఈకార్యక్రమంలో పాఠశాల చైర్మన్ దొంతగాని సుధాకర్, హైస్కూల్ చైర్మన్ చిర్రా వెంకన్న, మండల కాంగ్రెస్ పార్టీప్రధాన కార్యదర్శి పనస విజయ్, మండల కాంగ్రెస్ పార్టీనాయకులు మండవ చంద్రయ్య, మాజీ వార్డ్ మెంబర్ మునగలేటి వీరబాబు, బచ్చు శ్రీను, కో ఆప్షన్ సభ్యులు పనస వీరయ్య,దొంతగాని రవిబాబు, అమరగాని వీరభద్రం, దొంగరిమోహన్ రావు, పనస పెద్ద శ్రీను, పనస శ్రీను,పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎడవల్లి శ్రీనివాస్,ఉపాధ్యాయులు సీతానాగలక్ష్మి,రాజేశ్వరి, ఫీల్డ్ అసిస్టెంట్ దొడ్డారపు నాగేశ్వరరావు,అంగన్వాడీ టీచర్ ముదిగొండ లలిత,ఆయా మరియమ్మ, మధ్యాహ్నభోజన నిర్వాహకులు కుంభజడనాగమ్మ, చంద్రమ్మ,నాగమ్మ,వీరబాయి, వెంకటమ్మ, స్వీపర్ చిర్ర మైసమ్మ, గ్రామపంచాయతీ సిబ్బంది మరియు విద్యార్థిని %ఽ%విద్యార్థులు తదితరలు పాల్గొని ఘనంగా సన్మానించారు.



## ఘనంగా జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జన్మదిన వేడుకలు

జన సముద్రం న్యూస్ ప్రతినిధి కరీంనగర్:

జిల్లా మహిళా విభాగం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్నరెడ్డి జన్మదిన వేడుకలు హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వోడితల ప్రణవ్ ఆదేశాల మేరకు హుజురాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు లంకదాసరి లావణ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీకి సత్య ప్రసన్న రెడ్డి అందిస్తున్న సేవలను వారు కొనియాడారు. ఆమె ఎలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ మండల మరియు పట్టణ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం నాయకురాల్లు లంకదాసరి లావణ్య, ఆలేటి సుశీల, ఇల్లంతకుంట మండల మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొడం రజిత, యేముల పుష్పలత, పుల్ల రాధ, మల్లీశ్వరీ, రేణుకా, సొల్లు సునిత, స్వరూప, సునిత, కడారి తిరుమల, లక్ష్మీ, రిబ్కా ,ఖరీమా, మానస, సోల్లు హైమావతి, వీరితో పాటు హుజురాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సొల్లు బాబు, సోషల్ మీడియా ఇన్చార్జి మిడిదొడ్డి రాజు, మైనారిటీ నాయకులు యండి అఫ్సర్, బండారి సదానందం, ప్రవీణ్, రియాజ్, చాంద్ పాషా, ఇంద్రసేనారెడ్డి, ఐలయ్య, తిరుపతి, కిషోర్, కిరణ్ రెడ్డి, మధుకర్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



## బీబీనగర్ లో భారీ అగ్నిప్రమాదం

యాదాద్రి భువనగిరి జిల్లా జులై.11,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండల కేంద్రంలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది.పోచంపల్లి రోడ్ లో గల శ్రీ సాయి తేజ ట్రేడర్స్ హార్డ్ వేర్ షాపులో అర్ధరాత్రి అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది.ఈ షాప్ నివాసాల మధ్యన ఉండడంతో ప్రజలు ఒకసారిగా భయాందోళనకు గురై పరుగులు తీశారు.సమాచారం అందుకున్న పోలీసులు అగ్నిమాపక సిబ్బందితో కలిసి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు.అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకునే లోపే మంటలు భారీగా ఎగసిపడ్డాయి.ప్రమాదం షార్ట్ సర్క్యూట్ తోనే జరిగిందని తెలుస్తోంది.



## ఓయూలో జర్నలిస్టులపై పోలీసుల దాడి అమానుషం -టిజెయు జిల్లా అధ్యక్షులు ఎండి.షానూర్

యాదాద్రి భువనగిరి జిల్లా జూలై.11,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ భువనగిరి:–హైదరాబాద్ లోని ఉస్మానియా యూనివర్సిటీలో డీఎస్సీ వాయిదా వెయ్యాలని నిరుద్యోగ యువకులు ఆందోళన చేస్తుంటే దానిని న్యూస్ కవర్ చేయడానికి వెళ్లిన జీ తెలుగు న్యూస్ జర్నలిస్టు శ్రీచరణ్ ను పోలీసులు వ్యవహరించే తీరును దారుణమని తెలంగాణ జర్నలిస్టు యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ అన్నారు.విధి నిర్వహణలో ఉన్న జర్నలిస్టులను తాము జర్నలిస్టులమని చెబుతున్నా పోలీసులు దురుసుగా వ్యవహరించి,వారిని బలవంతంగా లాక్కొని పోలీస్ వాహనంలో ఎక్కించి పోలీసు స్టేషన్లో నిర్బంధించడం మీడియా భావప్రకటన స్వేచ్ఛను హరించడమేనని తెలిపారు.ప్రజా ప్రభుత్వంలో జర్నలిస్టులపై ఇలాంటి దౌర్జన్యాలు జరగకుండా అరికట్టేందుకు ముఖ్యమంత్రి రెవంత్ రెడ్డి చొరవచూపాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మొహమ్మద్ ఖాజఫసివుద్దీన్,జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న,జిల్లా కార్యవర్గ సభ్యులు గట్టికొప్పుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## హుజూరాబాద్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో బండి సంజయ్ జన్మదిన వేడుకలు

కరీంనగర్ జన సముద్రం న్యూస్ ప్రతినిధిబీజేపీ హుజూరాబాద్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షులు గంగిశెట్టి రాజు అధ్యక్షతన అంబేద్కర్ చౌరస్తాలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్ గారి జన్మదిన వేడుకలు నిర్వహించారు అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సినియర్ న్యాయవాది కేసరి శేషయ్య కౌన్సిలర్ పైళ్ల వెంకట్ రెడ్డి పట్టణ ప్రధాన కార్యదర్శి తూర్పాటి రాజు జిల్లా కార్యవర్గ సభ్యులు గంగిశెట్టి ప్రభాకర్ తూముల శ్రీనివాస్ ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు రావుల వేణు,సీనియర్ నాయకులు కొలిపాక శ్రీనివాస్,అజార్ పట్టణ ఉపాధ్యక్షులు, యాంసాని శశిధర్, అంకతి వాసు, యాళ్ల సంజీవరెడ్డి, పోతుల సంజీవ్ , శక్తి కేంద్ర ఇంచార్జులు కొలిపాక వెంకటేష్, ఓబిసి మోర్చా పట్టణ అధ్యక్షులు గంట సంపత్, బూత్ అధ్యక్షులు యాట రాజేష్ గుండేటి భార్గవ్ సదయ్య దేవేంద్ర కుసుమ సమ్మయ్య చత్తర్ సింగ్ లక్ష్మి రాజేష్ తూర్పాటి రామచంద్రం హరీష్ గాజుల శ్రీనివాస్,కొయ్యాడ రాజేష్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## నీట్ బాధితులకు న్యాయం చేయాలి- పిడిఎస్యు పి వై ఎల్ జిల్లా కమిటీలు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రంలో న్యూస్ జూలై 11 పి డి ఎస్ యు పి వై ఎల్ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నీట్ బాధితులకు న్యాయం చేయాలని దేశ వ్యాప్తంగా ఉన్న 24 లక్షల మంది నీటి విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని తక్షణమే కేంద్ర ప్రభుత్వం దీనిపై స్పందించి పరిష్కారం చూపాలని, రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్ చేస్తూ మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళన నిర్వహించడం జరిగింది అనంతరం పిడిఎస్యు జిల్లా అధ్యక్షుడు నాగరాజు అధ్యక్షతన జరిగిన సభలో రాష్ట్ర అధ్యక్షుడు భువనగిరి మధు పి వై ఎల్ జిల్లా అధ్యక్షుడు తుడుం వీరభద్రం జిల్లా కార్యదర్శి బట్టు చైతన్య మాట్లాడుతూ... దేశవ్యాప్తంగా ఉన్న 24 లక్షల మంది విద్యార్థుల జీవితంతో కేంద్ర ప్రభుత్వం చలగాటమాడుతుందని మండిపడ్డారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వ విద్యా శాఖ ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు అలాగే కేంద్రంలో ప్రతిపక్ష హోదా కలిగి ఉన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో నేటి పరీక్ష నిర్వహణను రాష్ట్ర ప్రభుత్వాలకు ఓప్ప చెప్పాలని అసెంబ్లీలో తీర్మానం చేయాలని కోరారు. అర్ధరాత్రి దొంగతనంగా దేశమంతా ఎలక్షన్ రిజల్ట్ బిజీలో ఉంటే నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ మాత్రం పరీక్ష పేపర్లు అమ్ముకొని అది బయటికి బుక్ కాకుండా అదే రోజు ఫలితాలు వెల్లడించడంలో అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ఇది కావాలని ఉద్దేశపూర్వకంగానే కేంద్ర ప్రభుత్వ కనుసన్నలలో పేపర్ లీకేజీ జరిగిందని మేం బలంగా నమ్ముతున్నామని ఫాసిస్ట్ ప్రభుత్వ ఎజెండా ఇదేవిధంగా ఉంటుందని అందుకే పాసిస్తూ ప్రభుత్వాన్నికి వ్యతిరేకంగా ఉద్యమించాలని కోరారు ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షుడు నాగరాజు జిల్లా కోశాధికారి మహేష్ జిల్లా నాయకులు విజయ్ టౌన్ నాయకులు గణేష్ దిలీప్ నితిన్ సురేష్ మహేందర్ రాజేందర్ శ్యామ్ సుందర్ తదితరులు పాల్గొన్నారు



## సైబర్ నేరాల విషయంలో అప్రమత్తత అవసరం

జన్నారం మండల విలేకరి జనసముద్రం న్యూస్ జూలై 11సైబర్ నేరాల విషయంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని జన్నారం మండల ఎస్సై రాజ వర్ధన్ సూచించారు. గురువారం జన్నారం మండలంలోని కిష్టాపూర్ గ్రామంలో ఉన్న కస్తూరి బాలికల పాఠశాల విద్యార్థులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా సైబర్ నేరాలు పెరుగుతున్నాయని, ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. వేధింపులు ఎదురైతే పోలీసులకు గాని, షీటీంకు గాని తెలపాలని ఆయన సూచించారు. అలాగే సీసీ కెమెరాలతో నేరాలను నియంత్రించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల నిర్వహకులు ఉపాధ్యాయులు విద్యార్థులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.






## మీడియా మరియు పోలీస్ శాఖ సమన్వయం తో పని చేయాలి.

## జెర్నలిస్టులకు పూర్తి సహాయాసహకారాలు అందిస్తాం.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూలై 11 ప్రజలకు, పోలీసులకు మధ్య వారధి మీడియా.ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్మహబూబాబాద్ జిల్లా ప్రింట్ %డ% ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులతో మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ సమావేశం అయ్యారు.ఈ సమావేశం లో ముఖ్యంగా మహబూబాబాద్ జిల్లా లో లా అండ్ ఆర్డర్ సమస్యలు , అసంఘిక కార్యకలాపాలు, గంజాయి, గుట్కా, గుడుంబా, బెల్లం లాంటి అక్రమ రవాణా అరికట్టడం, రోడ్డు ప్రమాదల నివారణకు చర్యలు, మైనర్స్ రాష్ డ్రైవింగ్, నెంబర్ ప్లేట్ లేకుండా వాహనం నడపడం, గంజాయి మత్తులో యువత, భూ దందాలు, ఆందోళనలకు గురిచేసే రౌడీ షీటర్ల పై చర్యలు, లని పలు అంశాలపై చర్చించడం జరిగింది.మీడియా సహాయాసహకారాలతో ప్రజలలో అవగాహనా కల్గించి మార్పు తీసుకొని రావచ్చుని ఎస్పీ అన్నారు.ప్రజలకు పోలీసులకు మధ్య వారధి గా మీడియా వ్యవస్థ పని చేయాలనీ అన్నారు.అలానే జిల్లా ఎస్పీ గారు మీడియా నుండి కొన్ని సలహాలు, సూచనలు స్వీకరించారుత్వరలోనే మీడియా మరియు పోలీస్ మధ్య ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ నిర్వహించాలని ఎస్పీ కోరారు. మీడియా తో స్నేహపూర్వ వాతావరణంలో సమావేశం ఏర్పాటు చేసిన జిల్లా ఎస్పీ కి ధన్యవాదాలు తెలిపారు.


## సాగు పనిని అడ్డుకున్న వ్యక్తులపై చర్యకు వినతి

## పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన గుర్రం ప్రమోద్ రెడ్డి



జన సముద్రం న్యూస్ కోహెడ జూలై 11: (కోహెడ ప్రసాదరావు) సిద్దిపేట జిల్లా కోహెడ మండలం రామచంద్రా పూర్ గ్రామం లో తన వ్యవసాయ భూమి సాగు చేసుకుంటుండగా గ్రామంలోని కొందరు అడ్డుకున్నారని గుర్రం ప్రమోద్ కుమార్ రెడ్డి పోలీస్ స్టేషన్లో గురువారం ఫిర్యాదు చేశారు. రామచంద్రాపూర్ గ్రామంలోని తన సొంత వ్యవసాయ భూమి సర్వే నంబర్ 247/ఆ/2 లో 3 ఎకరాలు, తన తల్లి సుగుణ పేరు మీద సర్వే నంబర్ 247/ఆ/1 లో మరో 3 ఎకరాల 36 గంటల భూమి ఉందని,ఈ భూమిని సాగు చేయడానికి బుధవారం ట్రాక్టర్ తో దున్నుతుండగా ఇదే గ్రామానికీ చెందిన తాజా మాజీ సర్పంచ్ నోముల పద్మ ఆమె భర్త కొండల్ రెడ్డి వారి కుమారుడు వికాస్ రెడ్డి తో పాటు కొంత మంది కలిసి తన తల్లి సుగుణ తో పాటుగా తనపై దాడి చేశారని ఆయన వాపోయారు. నానా భూతులు తిడుతూ చంపుతామని బెదిరించారని, వారి నుండి ప్రాణ భయం ఉందని ఆయన అన్నారు. అలాగే వారి నుండి తనకు రక్షణ కల్పించాలని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందని ప్రమోద్ రెడ్డి తెలిపారు.ముగురిపై కేసు నమోదు చేశారని తన ఫిర్యాదు పత్రంతో పాటు పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయిన వివరాలను జతపరిచారు.

## డ్రైనేజీ సమస్యను పరిష్కరించిన ఈవో





జన్నారం మండల విలేకరి, జన సముద్రం న్యూస్, జూలై 11

జన్నారం పట్టణంలోని సాయిబాబా దేవాలయ సమీపంలో నెలకొన్న డ్రైనేజీ సమస్యను ఈవో రాహుల్ పరిష్కరించారు. ఆ దేవాలయానికి ప్రతి గురువారం భక్తులు భారీ సంఖ్యలో వస్తుంటారు. అయితే ఆ దేవాలయం సమీపం నుండి వరద నీరు పోయే మార్గం మూసుకుపోయింది. దీంతో స్థానికుల విజ్ఞప్తి మేరకు ఆయన కార్మికులతో ఆ డ్రైనేజీలో పేరుకుపోయిన పూడికను తీయించి నీటిని పోయేలా ఏర్పాట్లు చేశారు. దీంతో స్థానికులు రాహుల్ కు కృతజ్ఞతలు తెలిపారు.



## మేకల లక్ష్మమ్మ భౌతికకాయానికి

## నివాళులర్పించిన సిపిఎం నాయకులు

యాదాద్రి భువనగిరి జిల్లా జూలై.11,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం రాఘవపురంలో మేకల లక్ష్మమ్మ అకాల మృతి సిపిఎం పార్టీకి తీరని లోటని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ అన్నారు.గురువారం రోజున,మేకల లక్ష్మమ్మ అకాల మృతికి సిపిఎం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ తరపున మండల నాయకత్వం పాల్గొని సంతాపాన్ని ప్రకటించి వారి భౌతిక కాయానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులర్పించిన అనంతరం కొండమడుగు నరసింహ పాల్గొని మాట్లాడుతూ వారి అకాల మృతి సిపిఎం కు,తీరని లోటని వారి మృతికి సంతాపం ప్రకటించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామని అన్నారు.మేకల లక్ష్మమ్మ కు సంతాపాన్ని ప్రకటిస్తున్నామనీ అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి,మండల కార్యదర్శి గాడి శ్రీనివాసు,నాయకులు కందాడి దేవేందర్ రెడ్డి,చింతల సుబ్బారెడ్డి,ఎస్డి ఉమర్, ఎల్లంల సత్యనారాయణ,సిల్వేరు మహేష్,మద్దూరి ఐలయ్య,జక్కి నాగేషు,ఎర్రోళ్ల రంజిత్,గుంటిమిది నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా

# శాఖలకు కేటాయించిన లక్ష్యాలను వంద శాతం పూర్తి చేయాలి



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జులై 11 గ్రామాలు,పట్టణాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలిజిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్గురువారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో తో కలిసి వనమహోత్సవం కార్యక్రమం, వైద్య ఆరోగ్యశాఖలు, అమ్మ ఆదర్శ పాఠశాలలు తదితర అంశాలపై సంబధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు,ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా శాఖలకు కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయుటకు పక్కా యాక్షన్ ప్లాన్ రూపొందించి, మొక్కలు నాటే ప్రదేశాలను గుర్తించాలని, నాటిన మొక్కలకు ట్రి గార్డ్ ఏర్పాటు చేసి రక్షణ చర్యలు తీసుకొని మొక్కలను సంరక్షించాలని అన్నారు. జిల్లాలో సూచించబడిన అమ్మ ఆదర్శ పాఠశాలలో జరుగుతున్న అభివృద్ధి పనులు పూర్తి చేయాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆరోగ్య సేవలు అందించాలని, వర్షాకాలం నేపథ్యంలో గ్రామాల్లో, పట్టణాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, వాటర్ ట్యాంక్స్, క్లీనింగ్ చేయాలని, డ్రైనేజ్ , పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు.కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, హెల్త్ సబ్ సెంటర్స్, జిల్లా ప్రధాన వైద్యశాలలో సరి పడ మందులు సిద్ధంగా ఉంచుకోవాలని, వైద్య శిబిరాలు నిర్వహించాలని, పంచాయతీరాజ్, మున్సిపల్ , వైద్య ఆరోగ్యశాఖలు అందరూ సమన్వయంతో కలిసి పని చేయాలని ఆదేశించారు, విధుల్లో అలసత్వం వహిస్తే సహించేది లేదన్నారు, మండలాల ప్రత్యేక అధికారులు అనునిత్యం సూచించిన అంశాలపై వారికి కేటాయించిన మండలాల్లో తనిఖీలు నిర్వహించి ప్రతిరోజు నివేదికలు సమర్పించాలన్నారు.జిల్లాలోని వసతి గృహాలు ట్రైబల్, ఎస్సీ, మైనార్టీ, బీసీ వెల్ఫేర్, సంక్షేమ హాస్టల్ లో పిల్లలకు ఎలాంటి అనారోగ్య సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సమావేశంలో అడిషనల్ డిఆర్డిఏ శాంత కుమారి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ కళావతి భాయ్, జడ్పీ సీఈఓ నర్మద, డిపిఓ హరిప్రసాద్, విద్యాశాఖ అధికారి రామారావు, బిసి, ఎస్సి, ఎస్టి వెల్ఫేర్ ఆఫీసర్స్ నరసింహస్వామి, బాలరాజు, ఎర్రయ్య, ఎంపీడీవోలు, వైద్యాధికారులు, ఎంపీఓలు, ఏఈలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ జనాభా దినోత్సవమును




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జులై 11 ప్రపంచ జనాభా దినోత్సవమును పురస్కరించుకొని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అద్వర్యములో ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ నుండి స్టానిక తహశీల్దార్ కార్యల్యము వరకు నిర్వహించిన ర్యాలీ ని జిల్లా అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ లెనిన్ వత్సల్ టోప్పో జండా ఊపి ప్రారంబించారు. ఈ సందర్బంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ 11 జూలై 1987 ప్రపంచ జనాభా 500 కోట్లకు చేరిన రోజున గుర్తుగా 1989 నుండి ప్రపంచ జనాభా దినోత్సవము జరుపుకుంటున్నామని అధిక జనాభా వల్ల కలిగే అనర్దాలు, పరిమిత సంతానం వల్ల కలిగే ప్రయోజనాల గురించి విస్తృత ప్రచారం కల్పించడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం 141.72 కోట్ల ఉన్న భారతదేశ జనాభా చైనాను అధిగమించి మొదటి స్థానమును ఆక్రమించిందని పేర్కొంటూ మహబూబాబాద్ జిల్లాలోని అర్హులైన దంపతులు కుటుంబ నియంత్రణ పద్దతులను అవలంభించాలని పేర్కోన్నారు.జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కళావతి బాయి మాట్లాడుతూ నూతనముగా వివాహం జరిగిన దంపతులు, ఒక బిడ్డ వున్న దంపతులు తాత్కాలిక కుటుంబ నియంత్రణ పద్దతులైన అంతర ఇంజెక్షన్ గాని, ఐయూసిడి గాని, నోటిమాత్రలు వాడి పిల్లల మద్య కనీసం మూడు సంవత్సరాల వ్యవధి వుండేలా చూసుకోవాలని, ఒకరు ,ఇద్దరు పిల్లలు వున్న దంపతులు శాశ్వత కుటుంబ నియంత్రణ పద్దతులైన, మగవారికి కోత కుట్టులేని నో స్కాల్పెల్ వాసెక్టమి శస్త్ర చికిత్స గాని, ఆడవారు టూబెక్టమి శస్త్ర చికిత్స గాని చేయించుకోవాలన్నారు.ఈ ర్యాలీ కార్యక్రమములో జిల్లా జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాసరావు, జిల్లా ఆసుపత్రుల పర్యవేక్షణ అధికారి డాక్టర్ వెంకట్రాములు, ప్రభుత్వ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ వెంకన్న, ఆర్ఎంఓ డాక్టర్ జగదీశ్వర్, డాక్టర్ వైదేహి, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ అంబరీష, మాత శిశు సంరక్ష ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ బిందుశ్రీ, వైద్య అధికారులు డాక్టర్ శ్రవణ్, విజయ్ కుమార్, మాస్ మీడియా అధికారి ప్రసాద్, డిపిఎంఓ రవీందర్ రావు, సిహెచ్ఓ కృష్ణార్జున రావు, డిపిహెచ్ఎన్ఓ మంగమ్మ, ఆరోగ్య విద్యా బోధకులు మహేందర్ రెడ్డి, రాజు, గీత, సబ్ యూనిట్ అధికారి శ్రీనివాస్, హెచ్ఈఓ రామకృష్ణ, ఎల్డి కంప్యూటర్ అరుణ్, సూపర్వైసర్లు, ఏఎన్ఎం లు, ఆశ కార్యకర్తలు, ప్రభుత్వ నర్సింగ్ కాలేజీ టీచింగ్ ఫ్యాకల్టీ రామరావు, విద్యార్థినులు, మరియు తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ జిల్లా

## ప్రధాన మరియు సెషన్స్ కోర్టు అద్భుత తీర్పు



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూలై 11

భర్త వేధింపులు తట్టుకోలేక భార్య ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న కేసులో నిందితునికి పది సంవత్సరాల జైలు శిక్ష, పది వేల జరిమానా విధించిన ప్రధాన న్యాయమూర్తి పసుపులేటి చంద్రశేఖర్ ప్రసాద్...జిల్లా చరిత్రలో అనతి కాలంలోనే జిల్లాలో సంచలన తీర్పులు ఇస్తున్న ప్రధాన న్యాయమూర్తి పసుపులేటి చంద్రశేఖర్ ప్రసాద్.......మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలం సుభాష్ స్ట్రీట్ కి చెందిన గొల్లపల్లి ఆగ్నేష్ గోంషా భుజక్షో అను వివాహిత తన భర్త గొల్లపల్లి ప్రవీణ్ తండ్రి బాలచందర్ వేధింపులకు గురి చేస్తున్న కారణంగా 2019 సంవత్సరంలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకోగా,(ఆశ వర్కర్) పుచ్చకాయల బేబీ రాణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు పరిశీలించిన అనంతరం (FIR NO:246/2029-304-) ప్రకారం కేసు నమోదు చేసి కోర్టులో దావా దాఖలు చేయగా మహబూబాబాద్ జిల్లా కోర్టు విచారణ అనంతరం మహబూబాబాద్ జిల్లాప్రధాన న్యాయమూర్తి,డోర్నకల్ సుభాష్ స్ట్రీట్ కు గొల్లపల్లి ప్రవీణ్ అనే యువకుడికి పది సంవత్సరాల జైలు శిక్ష మరియు పది వేల జరిమానా విధించిన ప్రధాన న్యాయమూర్తి పసుపులేటి చంద్రశేఖర్ ప్రసాద్ శిక్ష విధించినట్లు,పబ్లిక్ ప్రాసిక్యూటర్ చిలుక మారి వెంకటేశ్వర్లు,కోర్టు సంబంధిత అధికారులు తెలిపారు.



## కేంద్రమంత్రి బండి సంజయ్

## జన్మదినం సందర్భంగా భోజనం ప్లేట్ల వితరణ

### -పంపిణీ చేసిన ఖమ్మం దంపతులు

జన సముద్రం న్యూస్ కోహెడ జూలై 11: (కోహెడ ప్రసాదరావు)

స్థానిక పార్లమెంట్ సభ్యులు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ జన్మదినోత్సవం సందర్భంగా బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు ఖమ్మం వెంకటేశం దంపతులు గురువారం విద్యార్థులకు భోజనం ప్లేట్లను వితరణ చేశారు.బిజెపి మండల అధ్యక్షులు ఖమ్మం వేంకటేశం ఈయన సతీమణి తాజా మాజీ ఎంపీటీసీ స్వరూప లో కలిసి సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రంలోని బిసి ఎన్టీఆర్ కాలనీలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 1.వ. తరగతి నుండి 5.వ. తరగతి వరకు చదువుకొనే విద్యార్థిని విద్యార్థులకు అందజేశారు. విద్యార్థులు మధ్యాహ్నం బోజనం చేసేందుకు ఇంటి నుండి రోజు ప్లేట్ తీసుకొని రావడం అసౌకర్యంగా ఉన్న నేపథ్యంలో తాము పంపిణీ చేశామని వారు వివరించారు.పాఠశాల లోనే ప్రతి విద్యార్థిని విద్యార్థులకు భోజనం చేసేందుకు స్టీల్ ప్లేట్ లను ఇకపై అందుబాటులో ఉంచుకోవచ్చునని సూచించారు. పార్టీ శ్రేణులు పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి భోజనం చేసే స్టీల్ ప్లేట్స్ అందజేశారు.ఈ కార్యక్రమంలో వివిధ బాధ్యతల్లో ఉన్న పార్టీ శ్రేణులు గుగ్గిళ్ల శ్రీనివాస్, బండ జగన్, బొమ్మగాని శివకుమార్,రామంచ రాంచంద్రరెడ్డి, కొండబత్తిని సతీష్, బండ సుమన్ తో పాటుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్ రెడ్డి, సంజీవ్, ఉపాధ్యాయులు నారాయణ, శ్రీనివాస్, గీత, గ్రామస్తులు వేల్పుల మహేష్, వేల్పుల శంకర్, విద్యార్థిని విద్యార్థులు ఉన్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు

### -గ్రామ కాంగ్రెస్ కమిటీ చిన్నబిరవల్లి

బోనకల్, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్, జులై 12 :- బోనకల్ మండల పరిధిలో గల చిన్న బీరవల్లి గ్రామపంచాయతీ నందు కోట సూరమ్మ భర్త కుమార్ గత కొంతకాలంగా కిడ్నీ వ్యాధితో బాధపడుతూ సంబంధిత కిడ్నీ ఆసుపత్రిలో వైద్యం చేయించుకోగా ఆమె కు గ్రామ కాంగ్రెస్ కమిటీ అభ్యర్థన మేరకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చొరవతో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా 30 వేల రూపాయలు మంజూరైనాయి. అదే విధంగా కోట పద్మ భర్త రామకృష్ణ వీరికి సర్జరీ నిమిత్తం వైద్యం చేయించుకోగా, కాంగ్రెస్ గ్రామ కమిటీ అభ్యర్థన మేరకు సీఎం రిలీఫ్ ఫండ్ కింద 24 వేల రూపాయలు డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క చొరవతో మంజూరైనాయి. అట్టి చెక్కులను లబ్ధిదారులకు కాంగ్రెస్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో నేడు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గత్తం బాలరాజు, కార్యదర్శి బూసి శివాజీ, గౌరవ అధ్యక్షులు చంద్ర వెంకట్రావు, కోశాధికారి మర్సకట్ల సంజీవరావు, సహాయ కార్యదర్శి బుద్ధ భూపాల్, కమిటీ సభ్యులు కోటపర్తి సతీష్, సంగెపు. సీతారాములు, యూత్ కాంగ్రెస్ నాయకులు గత్త%శీ% పున్నారావు, తోటమాల రవి, పాగి శాంతయ్య , కాంగ్రెస్ కార్యకర్తలు మొదలగు వారు పాల్గొన్నారు.



## కుటుంబ ఆర్థిక పరిస్థితులను బట్టి

## భార్య భర్తలు అవగాహన కల్పించిన. ఎస్ వెంకటకృష్ణ

జన సముద్రంలో న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ జులై 11కుటుంబ ఆర్థిక పరిస్థితులను బట్టి భార్యాభర్తల మధ్య అవగాహనబట్టి బిడ్డల్ని కనాలని, వారు ఎంతమంది కనాలో ఆ కుటుంబ భార్యాభర్తల అవగాహన బట్టి ఆధారపడి ఉంటుందని తద్వారా ఆ కుటుంబ సంక్షేమ గాను సంతోషంగా ఉంటుందని ఏలూరు నగర మున్సిపల్ కార్పొరేషన్ చైర్మన్ ఎస్ వెంకటకృష్ణ సూచించారు "ప్రపంచ జనాభా దినోత్సవం "సందర్భంగా స్థానిక పట్టణ ఆరోగ్య కేంద్రం పవర్ పేట కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ పెళ్లి వయసు వచ్చాకే వివాహం గురించి ఆలోచించాలని అమ్మాయికి 21 సంవత్సరాలు నిండిన తర్వాత అబ్బాయికి 24 సంవత్సరాలు నిండిన తర్వాత వివాహం చేసినట్లయితే బాగుంటుందని బిడ్డకి బిడ్డ కి మధ్య ఎడమ పాటించాలని, కుటుంబ సంక్షేమ దేశ సౌభాగ్యమని తల్లి మరియు బిడ్డ శ్రేయస్సు తగిన సమయంలో గర్భం ధరించాలని,అధిక జనాభా వల్ల అనేక సమస్యలు ఉత్పన్నమైనప్పటికీ మన ఆంధ్రప్రదేశ్ లో ఆ సమస్య లేదని పుట్టిన ప్రతి బిడ్డను రిజిస్ట్రేషన్ చేయించాలని అప్పుడే కుటుంబ,దేశ ప్రణాళికలు అమలు పరచడం సాధ్యపడుతుందని జనాభా కి అనుగుణంగా సంక్షేమ పథకాలు, ప్రణాళికలు అమలు చేయడం కుదురుతుందని సూచించారు అనంతరం ప్రతిజ్ఞ చేశారు ఈ కార్యక్రమం మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ బి మాలతి %ఖూఎజ% వైద్యాధికారి డాక్టర్ గౌతమ్, అసిస్టెంట్ మలేరియా అధికారి జే. గోవిందరావు, హెల్త్ సూపర్వైజర్ ఝాన్సీ హెల్త్ అసిస్టెంట్ మేక శ్రీనివాసరావు ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు ప్రజలు సిబ్బంది పాల్గొన్నారు

# రైతు బజార్ లో ప్రజలకు చేరువగా కందిపప్పు

జన సముద్రం న్యూస్.ఏలూర్ జిల్లా టౌన్ రిపోర్టర్ జులై 11రాష్ట్రంలో పేదవారికి ఆహార భద్రత కల్పించే లక్ష్యంతో టిడిపి, జనసేన, బీజేపి కూటమి ప్రభుత్వం కృషిచేస్తోందని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్, ఎమ్మెల్యేలు బడేటి చంటి, చింతమనేని ప్రభాకర్‌లు పేర్కొన్నారు. ఏలూరు రైతుబజార్‌లో కందిపప్పు, బియ్యంలను రాయితీపై విక్రయించేందుకు ఏర్పాటు చేసిన విక్రయ కేంద్రాలను జాయింట్ కలెక్టర్ లావణ్య వేణితో కలిసి ఎంపీ, ఎమ్మెల్యేలు ప్రారంభించారు. బహిరంగ మార్కెట్‌లో బియ్యం, కందిపప్పు వంటివాటి ధరలు చుక్కలు తాకుతున్న నేపథ్యంలో వాటిని సామాన్యులకు అందుబాటులో ఉంచేందుకు రాష్ట్రంలోని టిడిపి, జనసేన, బీజేపి కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. రాయితీపై బియ్యం కందిపప్పు విక్రయించేందుకు రైతబజార్లలో ప్రత్యేక విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఏలూరు పత్తేబాదలోని శ్రీ పొట్టి శ్రీరాములు రైతు బజార్‌లో ఏర్పాటు చేసిన బియ్యం, కందిపప్పు విక్రయ కేంద్రాలను ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ యాదవ్, ఏలూరు, దెందులూరు ఎమ్మెల్యేలు బడేటి చంటి, చింతమనేని ప్రభాకర్, జాయింట్ కలెక్టర్ లావణ్య వేణిలు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం పేదల పక్షాన నిలుస్తోందన్నారు. ఇప్పటికే అనేక కార్యక్రమాలను అమలు చేశామని, ఇందులో భాగంగానే పేదలకు ఆహార భద్రత కల్పించే దిశగా నూతన ఆలోచనలకు శ్రీకారం చుట్టామన్నారు. ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే హామీల అమలుకు చిత్తశుద్ధతో కృషిచేస్తున్నామన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్య దోరణితో ఆకాశాన్నంటిన నిత్యావసరాల ధరలను తిరిగి పేదవారికి అందుబాటులోకి తెచ్చిన ఘనత తమ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుందని చంటి అన్నారు. దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం ధరలను ఇష్టానుసారంగా పెంచేసిందన్నారు. బహిరంగ మార్కెట్ ధరతో సంబంధం లేకుండా పేదలకు అందుబాటులో నిత్యావసర వస్తువుల ధరలు ఉండేలా ఏలూరు పార్లమెంట్ పరిధిలో 6 స్టాల్స్ ఏర్పాటు చేసి, విక్రయాలు ప్రారంభించినట్లు చింతమనేని పేర్కొన్నారు. ఇప్పటికే కూటమి ప్రభుత్వం ఉచిత ఇసుక పంపిణీ విధానాన్ని పకడ్బందీగా అమలు చేస్తుంటే కొంతమంది విమర్శలు, రాద్ధాంతాలు చేస్తున్నారని, సార్వత్రిక ఎన్నికల్లో ప్రజాతీర్పును చూసి



కూడా అటువంటి వారిలో మార్పు రాలేదంటే వారు ఏ స్థితిలో ఉన్నారో అర్థం చేసుకోవచ్చన్నారు. జాయింట్ కలెక్టర్ లావణ్య వేణి మాట్లాడుతూ ప్రభుత్వం వివిధ వర్తక సంఘాలతో చర్చించి, బహిరంగ మార్కెట్‌లో 185 రూపాయలు ఉన్న కందిపప్పును రాయితీపై 160 రూపాయలకు, అలాగే స్టీమ్డ్ రైస్‌ను 49 రూపాయలు, రా రైస్‌ను 48 రూపాయలకే అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఈ విక్రయ కేంద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్‌వో ఆర్ఎస్ఎన్ రాజు, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ ఎం మంజు భార్గవి, ఆర్డీవో ఎన్ఎస్కే ఖాజావలి, తహశీల్దార్ మురార్జీ, జిల్లా మర్చంట్స్ ఛాంబర్ అధ్యక్షులు నేరెళ్ళ రాజేంద్ర, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు దివ్వెల జయప్రకాష్, దాల్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎంటీవీ సత్యకుమార్, వేమా సురేష్, వంకాయల రామకృష్ణ, కొట్టు మనోజ్,నెరుసు వెంకట సుబ్బయ్య, నాయుడు సోము తదితరులు పాల్గొన్నారు. తొలుత ఎంపీ, ఎమ్మెల్యేలు, జాయింట్ కలెక్టర్లకు రైతులు, పలువురు ప్రముఖులు ఘనంగా స్వాగతం పలికారు.

# నిత్యవసర ధరల తగ్గింపు పై హర్షం వ్యక్తం చేసిన రెడ్డి అప్పలనాయుడు..

జన సముద్రం న్యూస్ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ జులై 11.ఈ సందర్భంగా (గురువారం) పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రెడ్డి అప్పల నాయుడు మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజలకు భారంగా ఉన్నా నిత్యావసర సరుకుల ధరలు నియంత్రణ చేసే దిశగా అడుగులు వేస్తోందనీ, రాష్ట్ర ప్రభుత్వం పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు శ్రీ నాదెండ్ల మనోహర్ ప్రత్యేక దృష్టి సారించి ప్రజలకు భారంగా ఉన్న కందిపప్పు 181రూపాయి ఉండగా ఉండగా నేడు దాన్ని 160 రూపాయలకు చేసి పేద బడుగు బలహీనవర్గాలకు బాసటగా నిలిచారు.. అదే తరుణంలో స్టీమ్ రైస్ ధరలను కూడా తగ్గించడం అనేది ఎంతో ఆనందదాయకమని, గతంలో 55 రూపాయలు ఉన్న ఈ బియ్యం ధరను 49 రూపాయలకు తగ్గించడం, అలాగే సన్న బియ్యాన్ని 53 రూపాయలు ఉన్నదాన్ని 48 రూపాయలు కే తగ్గించి ప్రజలపై ఉన్న ధరల భారాన్ని ఉపశమనం కలిగించే విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారు, ఉపముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ పౌరసరఫరాల మంత్రి వర్యులు.నాదెండ్ల మనోహర్ ఎంతో కృషి చేశారని,తగ్గించిన ధరలను రైతు బజార్ లో ప్రజలకు అందుబాటులో తీసుకువచ్చారని రెడ్డి అప్పల నాయుడు హర్షం వ్యక్తం చేశారు.. అలాగే ఈరోజు రాష్ట్రంలో బీసీ కులగనన కార్యక్రమాన్ని ప్రజలు విజయవంతం చేయాలని, తమ వద్దకు వస్తున్న అధికారులకు మీవంతు సహాయ సహకారాలు అందించాలని ప్రజలను కోరారు.. భవన నిర్మాణ కార్మికుల కష్టాలు తీర్చే విధంగా గృహ నిర్మాణాలు చేసుకుని ప్రజలకు ఉచితంగా ఇసుకను ఎన్డీఏ కూటమి అందుబాటులోకి తీసుకొచ్చిన విషయాన్ని రెడ్డి అప్పలనాయుడు గుర్తు చేశారు.. గతంలో సుమారు 50 వేలు ఉన్న లారీ ఇసుక ధర నేడు



కేవలం రవాణా కూలీ ఖర్చులతో నేరుగా ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు.. గత ప్రభుత్వంలో జరిగిన అవినీతిని ప్రక్షాళనం చేస్తూ ప్రజలకు సుపరిచితమైన పాలన అందించాలని పవన్ కళ్యాణ్ చేస్తున్న కృషిని రెడ్డి అప్పలనాయుడు కొనియాడారు..

# పాస్టర్ రెవరెండ్ పేరుపోగు యేసురత్నం కి ఘనంగా సన్మానం

జనసముద్రంన్యూస్ , జులై 11. పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, దుర్గి మండలం.మండలంలోని ముటుకూరు గ్రామంలోని ఆంధ్రా ఇవాంజిలికల్ లూథరన్ చర్చి సంఘంలో ఐదు సంవత్సరములు పనిచేసి (ఆంధ్ర ఇవాంజిలికల్ లూథరన్ చర్చి)బదిలీపై వెళుతున్నపాస్టర్ రెవరెండ్ పేరుపోగు యేసురత్నంని, మరియు ముటుకూరు ఏ ఈ ఎల్ సి. నూతన పాస్టర్ గా బాధ్యతలు చేపట్టిన, పాస్టర్ రెవరెండ్ కటికల యేసుదానం ని గ్రామ నాయకులు పెద్దలు, ఏ ఇ ఎల్ సి. సంఘస్తులు,మహిళలు గ్లోరీ ఫెలోషిప్ పాస్టర్స్ బంధువులు, ఆత్మీయులు, నూతన వస్త్రాలు బహుకరించి, పూలమాలలు, బొకేలు, శాలువాలతో, ఘనంగా సన్మానించి, అభినందనలు తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా గ్రామ నాయకులు పెద్దలు లింగా బ్రహ్మయ్య, ఏసూరి సాయి శంకర్, లింగా సాంబయ్య తోటకూర శ్రీను, నేలవల్లి సుబ్బారావు, మాట్లాడుతూ ముటుకూరు ఏ ఎల్ సి సంఘంలో ఐదు సంవత్సరములు సేవ చేసి మంచి పేరు తెచ్చుకున్న వ్యక్తి, ప్రజలు మన్ననలు పొందిన దైవ సేవకులు పేరుపోగు యేసురత్నం పాస్టర్, వారు చేసిన సేవా వాక్య బోధనలు, ప్రార్థనలు అనేకమందిని చైతన్యం చేశాయని మంచి మార్గంలో నడిపించాయని ఆయన ప్రార్థనల వల్ల గ్రామం గ్రామంలోని ప్రజలందరూ క్షేమంగా ఉన్నారని, అలాంటి పాస్టర్ ఈరోజు బదిలీపై వెళ్లటం అందరికీ బాధాకరమైన విషయం అని, వారు ఎక్కడ ఉన్న మన గ్రామం కొరకు గ్రామ ప్రజలందరి క్షేమం కొరకు ప్రార్థనలు చేస్తారని , ఏసుక్రీస్తు ప్రభువులవారు పాస్టర్ కి ఆయురారోగ్యాలు, అష్ట ఐశ్వర్యాలు ప్రసాదించాలని మనసారా కోరుకుంటూ ఆయన సేవలను కొనియాడారు.ఈసందర్భంగాఏ ఈ ఎల్ సి. చర్చి ఆల్టర్నేట్ డెలిగేట్, మరియు దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులుకుక్కమూడి ప్రసాద్ మాట్లాడుతూ ముటుకూరు గ్రామంలో ఏ ఈ ఎల్ సి. పాస్టర్గా రెవరెండ్ పేరుపోగు యేసు రత్నం చేసిన సేవా పరిచర్య ,వారి సేవలు మరువలేనివని, ప్రేమ, కరుణ, జాలి, గుణగణాలు కలిగిన వ్యక్తి పాస్టర్ యేసు రత్నం అని, ఆయన ముఖంలో ఎప్పుడూ చిరునవ్వు ఉంటుందని, ఆయన ఎక్కడ ఉన్న మన ఆత్మీయ తండ్రిగాఏ ఈ ఎల్ సి సంఘం, గ్రామ ప్రజల హృదయాలలో ఉంటాడని



అన్నారు.ఈ సందర్భంగాపాస్టర్ రెవరెండ్ పేరుపోగు ఏసురత్నం,పాస్టర్ రెవరెండ్ కటికల ఏసుదానం మాట్లాడుతూ మమ్ములను ప్రేమించి ఇంత ఘనంగా సత్కరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాస్టర్ రెవరెండ్ మాచర్ల జాన్ మోజేష్ ,పాస్టర్ రెవరెండ్ రమేష్ ,పాస్టర్ రెవరెండ్ పులిమెల ఏసుదానం, చర్చి డెలిగేట్స్ మాచర్ల చిన్న పేరయ్య, పిసిసి మెంబర్స్ మాచర్ల చిన్న రోశయ్య ,మాచర్ల యోహాను,కుక్కమూడి ఏసోబు,సంఘ పెద్దలు మాచర్ల దేవదానం, మాచర్ల వెంకట్రామయ్య, మాచర్ల సామేలు,మాచర్ల ఇశ్రాయేలు, పులిమెల జక్రయ్య,పులిమెల వెంకయ్య ,పులిమెల అన్నారావు,కుక్కమూడి చిన్నయ్య, కుక్కమూడీ కోటేశ్వరరావు, కుక్కమూడి మరియ బాబు,మాచర్ల మైఖేల్ మాచర్ల గురవయ్య, మాచర్ల రవీంద్రబాబు, కుక్కమూడి యలమంద, పులిమెల లాజర్,గ్రామ పెద్దలు, నాయకులు స్త్రీల సమాజం యూత్ మొదలగువారు పాల్గొన్నారు.

# మాచర్ల నందు స్వామి వివేకానంద బాల వికాస కేంద్రం ప్రారంభం





జనసముద్రంన్యూస్, జులై 11, పల్నాడు జిల్లా, మాచర్ల టౌన్. 11 .7 .2024 గురువారం స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ మాచర్ల వారి ఆధ్వర్యంలో నిర్వహించుచున్న స్వామి వివేకానంద స్టూడెంట్స్ హోమ్ నందు బాల వికాస్ కేంద్రాన్ని ప్రారంభించినట్లు స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ ఛైర్మన్ మెట్టు గోవింద రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాచర్ల ప్రముఖ డాక్టర్ శ్రీకృష్ణ జనరల్ హాస్పిటల్ ఎండి గుర్రం కృష్ణారెడ్డి మరియు అల్లం ప్రతాపరెడ్డి హాజరై ముందుగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలవేసి అనంతరం బాల వికాస్ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ గుర్రం కృష్ణారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు విద్యార్థి దశ నుండే నైతిక ,ఆధ్యాత్మిక విలువలు పెంపొందించేందుకు ముఖ్యంగా స్వామి వివేకానంద ఆశ్రమం దగ్గర ఉన్న సెంచు చిన్నారులు మరియు ఆశ్రమం దగ్గర ఉన్నటువంటి చిన్నారులకు ఈ విధంగా ప్రతిరోజు సాయంత్రం ఐదు గంటల నుండి ఏడు గంటల వరకు బాలవికాస్ కేంద్రాన్ని నడపటం చాలా ఆనందంగా ఉందన్నారు .చిన్నారుల్లో విద్యతో పాటు క్రమశిక్షణ దేశభక్తి పెంపొందించాలంటే ఇలాంటి బాలవికాస్ కేంద్రాలు చాలా అవసరమని ప్రతి ఒక్కరూ గుర్తెరిగి ఈ బాల వికాస్ కేంద్రానికి సహాయ సహకారాలు అందజేయాలని కృష్ణారెడ్డి మరియు ప్రతాప్ రెడ్డి కోరారు. స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ ఛైర్మన్ మెట్టు గోవింద రెడ్డి మాట్లాడుతూ సర్వ సమస్య పరిష్కారిని విద్య, విద్య ద్వారానే మనం అన్ని సమస్యలను పరిష్కరించుకోగలుగుతామన్న స్వామి వివేకానంద ను స్ఫూర్తిగా తీసుకొని చిన్నారులు విద్య నేర్చుకోవడానికి మన దగ్గరికి రాకపోయినా సరే వారి దగ్గరికి వెళ్లి మేము విద్య నేర్పుతున్నామని ముఖ్యంగా స్వామి వివేకానంద కలలు కన్నా నవభారత నిర్మాణం జరగాలంటే విద్యార్థులలో విద్యార్థులు నుంచే స్వామి వివేకానంద భావాలు అలవర్చుకునేలా మన వంతు ప్రయత్నం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం చిన్నారులందరికీ నోట్ బుక్స్ , పెన్నులు, పెన్సిల్స్ ,పలకలు పంపిణీ చేశారు. అనంతరం ముఖ్య అతిథులు డాక్టర్ గుర్రం కృష్ణా రెడ్డి ని మరియు అల్లం ప్రతాపరెడ్డి దంపతులను స్వామి వివేకానంద చారిటబుల్ సభ్యులు ఘనంగా సన్మానించారు .ఈ కార్యక్రమంలో రిటైర్డ్ హెడ్ మాస్టర్, ముత్యాల పాపి రెడ్డి, ఆజాద్ నగర్ స్కూల్ హెడ్మాస్టర్ మరియు బాలవికాస్ కేంద్రం టీచర్ ఇందిర, చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## రెడ్డి అప్పల నాయుడు గారిని మర్యాదపూర్వకంగా కలిసిన కాళింగా సంక్షేమ సంఘం నాయకులు

జన సముద్రం న్యూస్ ఏలూరుజిల్లా టౌన్ రిపోర్టర్ జులై 11లిఏలూరులో ఎన్డీఏ కూటమి విజయానికి ఎంతో కృషి చేసిన జనసేన పార్టీ ఇంచార్జ్ శ్రీ రెడ్డి అప్పల నాయుడు గారిని ఈరోజు జనసేన పార్టీ కార్యాలయంలో కాళింగ సంక్షేమ సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పూలబొకేలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో కాళింగ సంక్షేమ సంఘం అధ్యక్షులు డి. లక్ష్మణ్ మూర్తి, గౌరవ అధ్యక్షులు పైడి వెంకట్రావు, కోశాధికారి బి. రామారావు, ఉపాధ్యక్షులు పి. కోటేశ్వరరావు, అన్నెపు గౌర్రాజు సంఘం నాయకులు పాల్గొన్నారు..



## రోటరీ క్లబ్ నూతన కార్యవర్గం కమిటీ ప్రమాణస్వీకారం

జనసముద్రంన్యూస్, జులై 11, పల్నాడు జిల్లా, మాచర్ల టౌన్.

మాచర్ల రోటరీ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం పట్టణంలోని కేసీపి ఆడిటోరియంలో బుధవారం రోజు ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పల్నాడు జిల్లా డిసిహెచ్ఎస్ డాక్టర్ బి.వి రంగారావు, క్లబ్ డైరెక్టర్ జనరల్ శరత్ చౌదరి, కేసిపి ఫ్యాక్టరీ జనరల్ మేనేజర్ వెంకటరమణ, పీడీజి తాళ్ళ రాజశేఖర్ రెడ్డి, డిప్యూటీ గవర్నర్ డా.కొండవీటి రామకోటయ్య హాజరయ్యారు. కార్యక్రమానికి సభా అధ్యక్షత మాజీ అధ్యక్ష, కార్యదర్శులుగా " సత్యనారాయణ, పఠాన్ నాగుర్ వలి వహించారు. క్లబ్ నూతన అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారిగా కొండవీటికృష్ణకుమారి, నిమ్మగడ్డ సురేఖ, అన్నపరెడ్డి లక్ష్మిలచే డీజీ శరత్ చౌదరి ప్రమాణం చేయించారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారులు మాట్లాడుతూ, రోటరీ క్లబ్ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామన్నారు. గతంలో కంటే 2024-25 సంవత్సరంలో రోటరీ క్లబ్ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తామన్నారు. అనంతరం రోటరీ క్లబ్ సేవలను పలువురు అతిథులుకొనియాడారు. నా అనంతరం పిడిజి రాజశేఖర్ రెడ్డి,అసిస్టెంట్ గవర్నర్ సుమిత్ర కుమార్, క్లబ్ డైరెక్టర్లు, సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ఉపాధ్యక్షులు, కెసిపి ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి పరారీ లో ఉంటే ఎందుకు అరెస్ట్ చేయడం లేదు : కంభంపాటి అనిల్ కుమార్




జనసముద్రంన్యూస్, జులై 11, పల్నాడు జిల్లా, మాచర్ల.మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి తమ్ముడు పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి పరారీ లో ఉంటే పోలీసులు ఎందుకు అరెస్ట్ చేయడం లేదని టీడీపీ సీనియర్ నాయకులు కంభంపాటి అనిల్ కుమార్ పోలీసు యంత్రాంగాన్ని ప్రశ్నించారు. సార్వత్రిక ఎన్నికల సమయంలో వీరు సృష్టించిన భయానక వాతావరణాన్ని నియోజకవర్గ ప్రజలు గమనించారని అనిల్ అన్నారు . మే 14న రాష్ట్రం విడిచి పారిపోయి రెండు నెలలు కావస్తున్నా వెంకట్రామిరెడ్డి ని ఎందుకు పట్టించుకోలేదని అన్నారు. ఇప్పటికైనా పోలీసులు స్పందించి తక్షణమే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. పేదలకు మంచి చేసే పార్టీ తెలుగుదేశం పార్టీ అని, మా అధినాయకుడు చంద్రబాబు నాయుడు విజన్ ఉన్న నాయకుడని ఆయన అడుగుజాడల్లోనే కార్యకర్తలు నడుస్తారని, వైసీపీ నాయకులు, కార్యకర్తల్లాగా తప్పుడు పనులు చేయరని, అవినీతి ఆరోపణలు ఎదుర్కోరని తెలిపారు. మాచర్ల నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడానికి అహర్నిశలు కష్టపడుతున్న ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి తో కలిసి పనిచేయడం చాలా ఆనందంగా ఉందని తెలియజేశారు.



## గంగమ్మ తల్లి మొక్కుబడి తీర్చుకున్న తిరుమల శెట్టిపల్లి గ్రామ ప్రజలు

### ముఖ్య అతిథిగా ముక్కా రూపానంద రెడ్డి

రైల్వే కోడూర్ జన సముద్రం న్యూస్ జూలై 11ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా చిట్వేల్ మండలం నాగవరం పంచాయతీ తిరుమల శెట్టి పల్లి గ్రామ వాస్తవ్యులు రామరాజా గారి ఆహ్వానం మేరకు శ్రీ గంగమ్మ తల్లి మొక్కుబడి తీర్చుకొనుటకు ముఖ్య అతిథిగా విచ్చేసిన రైల్వే కోడూర్ టిడిపి ఇన్చార్జ్ ముక్కా రూపానంద రెడ్డి. ఈ కార్యక్రమంలో తాతంశెట్టి నాగేంద్ర పంతగాని నరసింహ ప్రసాద్, కొండయ్య నాయుడు, రామ కొండయ్య, అంకి శెట్టి మని, వెంకటనారాయణ, కాయలమని, సుబ్ర హ్మణ్యం, ఆలం మల్లికార్జున, దాడిశెట్టి భరత్ రామ జస్వంత్ రామా నాని, నూక బ్రహ్మయ్య, నోకానందుని రామవల్లి, రామ ప్రభావతి, చిన్నమ్మ, నారా నాని, నారా దాస్ కృష్ణయ్య, బండి బాలసుబ్రమణ్యం, తురక రామచంద్ర, సూర్యాల ధర్మయ్య, బత్యాల ఈశ్వరయ్య, తురక వెంకటేష్, పులకంటి బాబూజీ, కాయలు శివ, జోగినేని మనీ, టీవీ రమణారెడ్డి, పగడాల బ్రదర్స్, సర్పంచ్ సంయుక్త, రాజా తదితరులు పాల్గొన్నారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
శుక్రవారం12,జూలై,2024

# మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కి గవర్నమెంట్ పీఏగా నియమితులైన గడిపూడి శ్రీనివాసరావు

జనసముద్రంన్యూస్, జూలై. 11, పల్నాడు జిల్లా, మాచర్ల. సార్వత్రిక ఎన్నికల సమయంలో మాచర్ల తెలుగుదేశం పార్టీ, జనసేన, బిజెపి కూటమి అభ్యర్థి జూలకంటి బ్రహ్మానంద రెడ్డి కి ఎల్లప్పుడూ వెంట ఉంటూ కష్టసుఖాల్లో భాగం పంచుకుంటూ కష్టపడిన వ్యక్తి గడిపూడి శ్రీనివాసరావు . ఈయన ప్రస్తుతం మాచర్ల శాసనసభ్యులు బ్రహ్మానందరెడ్డికి గవర్నమెంట్ పీఏగా నియమించబడ్డారు. ఈసందర్భంగా ఆయనకు పలువురు టీడీపీ, జనసేన, బీజేపీనాయకులు,కార్యకర్తలుశుభాకాంక్షలు తెలియజేశారు.



# అమృత్ భారత్ కింద దొనకొండ రైల్వే స్టేషన్ అభివృద్ధి లో ఉండగా వాటి పనులను పరిశీలించడానికి వచ్చినటువంటి రైల్వే మేనేజర్ ఎం రామకృష్ణ



జనసముద్రం న్యూస్,జూలై. 11, (దొనకొండ): దొనకొండకు వచ్చిన రైల్వే మేనేజర్ ఎం రామకృష్ణ దొనకొండ రైల్వే స్టేషన్ లో జరుగుతున్న వివిధ పనులను ఆయన గురువారం సాయంత్రం పరిశీలి ముందుగా రైల్వే స్టేషన్ మరియు నూతనంగా నిర్మిస్తున్న వంతెనను పరిశీలించారు అనంతరం గ్రామస్తులు దొనకొండ రైల్వే స్టేషన్ లో కరోనా సమయం నుండి అనేక ఎక్స్ప్రెస్ రైలు ఇక్కడ ఆగడం లేదని దీంతో ఈ దొనకొండ ప్రాంత ప్రజలు విజయవాడ గుంటూరు నంద్యాల గుంతకల్ ఇతర ఇతర ప్రాంతాలకు వెళ్లి రావాలంటే అధిక చార్జి అందరూ వెచ్చించి బస్సులను ఆశ్రయించవలసి వస్తుంది ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని కనీసం నరసాపురం నుండి హుబ్లీ వరకు వెళ్లే చిన్న అమరావతి మరియు మచిలీపట్నం నుండి యశ్వంతపూర్ వరకు వెళ్లే కొండవీడు ఎక్స్ప్రెస్ లైను ఆపాలని గ్రామస్తులు రైల్వే డిఆర్ఎమ్ కు మెమొరండం ఇచ్చారు ఈ మెమొన్న మించిన వారిలో విశ్వ భారతి విద్యాలయం కరస్పాండెంట్ మల్లెల రామిరెడ్డి మాడిశెట్టి రమేష్ షేక్ కరీముల్లా షేక్ గఫూర్ షేక్ రసూల్ అచ్యుత శంకర్ కాళ్ల హనుమంతు ఎస్ కే జాబీర్ తదితరులు ఉన్నారు మీరు వెంట రైల్వే సిబ్బంది డి ఈ ఎన్ DEE తదితరులు ఉన్నారు

# రోడ్డు మొత్తం గుంతలమయం

యాదాద్రి భువనగిరి జిల్లా
జూలై. 11,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలంలోని మగ్దుంపల్లి గ్రామం నుంచి రావి పహాడ్ గ్రామానికి వెళ్లే రహదారి అధ్వానంగా తయారైంది. రోడ్డు మొత్తం గుంతలు ఏర్పడడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.
చిన్నపాటివర్షానికేరోడ్డుమొత్తంజలమయంఅవుతుండడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు,ప్రజా ప్రతినిధులు స్పందించి రోడ్డు మరమ్మత్తు పనులు చేపట్టాలని కోరుతున్నారు.



# ఘనంగా మాజీ సర్పంచ్ పరమేశ్వర్ పాటిల్ జన్మదిన వేడుకలు



సంగారెడ్డి జిల్లా ఝరసంగం మండలం
జనసముద్రం ప్రతినిధి జూలై. 11:
జహీరాబాద్ పట్టణంలోని అతిథి హెూటల్ నందు మేధపల్లి మాజీ సర్పంచ్ పరమేశ్వర్ పాటిల్ యొక్క జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వెంకటేశం, కేతకి దేవస్థానం మాజీ చైర్మన్ నరసింహ గౌడ్, పెన్ గన్ పత్రిక ఎడిటర్ రాయికోటి నర్సింహులు, మాజీ మాణిక్ ప్రభు పాటిల్, డిజిటల్ అజీమ్, జగదీశ్వర్, అక్షయ్ దేశ్ పాండే, చెన్నయ్య, సుభాష్ మెదపల్లి యువ నాయకులు ప్రశాంత్ పటేల్, రమేష్, శివకుమార్, లక్షమన్, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లపై తిరుగుతున్న పశువులతో ఇబ్బందులు

జన్నారం మండల విలేఖరి,
జనసముద్రం న్యూస్, జూలై 11
జన్నారం పట్టణంలోని ప్రధాన రహదారిపై పశువుల సంచారంతో ప్రయాణికులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జన్నారం పట్టణం నాలుగు జిల్లాలకు వెళ్లే ప్రధాన రహదారిలో ఉంది. దీంతో నిత్యం బస్సులు, లారీలు, ప్రజలతో రద్దీగా ఉంటుంది. అయితే సాయంత్రం వేళలో ప్రధాన రోడ్డుపై పశువులు సంచరిస్తుండడంతో ప్రయాణికులు, వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. తరచూ ప్రమాదాలు జరుగుతుండడంతో వాహనదారులు సైతం గాయపడిన సంఘటన ఉంటున్నాయి. అధికారులు స్పందించి ప్రధాన రహదారిపై పశువుల సంచారం



లేకుండా చూడాలని స్థానిక ప్రజలు కోరారు.

# వలస మహిళా కూలీలకు, కార్మికుల సంక్షేమ పథకాల పై అవగాహన




జనసముద్రం న్యూస్, జూలై 11
(పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ )
మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో సంకల్ప్ 100 రోజుల ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో భాగంగా గురువారం రోజు పెద్దపల్లి మండలంలోని పెద్దకల్వల గ్రామంలో పనిచేస్తున్న భవన నిర్మాణ మహిళ కార్మికులకు మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ చంద్రు స్వప్న మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కార్మిక శాఖ ద్వారా కల్పిస్తున్న పథకాలు లేబర్ ఇన్సూరెన్స్ , లేబర్ కార్డు ప్రయోజనాల గురించి అవగాహన కల్పించారు. మహిళా కార్మికులు పనిచేసే ప్రదేశంలో లైంగిక వేధింపులకు పాల్పడితే ప్రభుత్వం మహిళల రక్షణకై కల్పించిన ఏర్పాట్లలో సఖి సెంటర్లు , భరోసా కేంద్రాలు , మహిళా పోలీస్ స్టేషన్లో అంతేగాక ప్రభుత్వం టోల్ ఫ్రీ నెంబర్లను 181 , 100, 112, 1098 సంప్రదించి రక్షణ పొందవచ్చని తెలిపారు. ఫైనాన్స్ లిటరసీ స్పెషలిస్ట్ సంధ్య మాట్లాడుతూ రోజు వారి పొందే కూలీ డబ్బులను ఎలా పొదుపు చేసుకోవాలి. బ్యాంకు , పోస్ట్ ఆఫీస్ పొదుపు పథకాలపై అవగాహన , ఆర్థికంగా జీవితంలో ఎలా ఎదగాలో కార్మికుల పిల్లల భవిష్యత్తుకు ఆర్థిక వనరులను ఎలా పొదుపు చేసుకోవాలో తెలిపారు.
ఈ కార్యక్రమంలో బిల్డింగ్ ఓనర్ తిరుపతి యాదవ్, తాపీ మేస్త్రీలు , భవన నిర్మాణ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# గుడివాడ రైతు బజార్లో చౌక ధరల దుకాణం ప్రారంభం

జనసముద్రం న్యూస్
గుడివాడ ప్రతినిధి సుబ్రహ్మణ్యం. జూలై. 11. సబ్సిడీ ధరలకే నాణ్యమైన బియ్యం, కందిపప్పు విక్రయ స్టాల్ ప్రారంభించిన.... ఆర్డిఓ పద్మావతి, ఎన్డీఏ కూటమి నేతలు గుడివాడ రైతు బజార్ ప్రాంగణంలో సివిల్ సప్లై శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన... సరసమైన ధరలకు నాణ్యమైన సరుకులఅమ్మకదుకాణంగురువారంప్రారంభమైంది . గుడివాడ ఆర్డిఓ పద్మావతి మరియు ఎన్డీఏ కూటమి నేతలు దుకాణాన్ని ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఆర్డీవో పద్మావతి, టిడిపి జనసేన పార్టీల నాయకులు కందిపప్పు ప్యాకెట్లు, బియ్యం బస్తాలను కొనుగోలుదారులకు అందచేశారు.
బయట ధరలకంటే తక్కువగా కిలో కందిపప్పు 120 రూపాయలకు, స్టీమ్డ్ బియ్యం కిలో రూ. 49, బిపిటి, సోనా మసూరి బియ్యం కిలో రూ. 48 రూపాయలకే రైతు బజార్లో ఏర్పాటుచేసిన స్టాల్ ద్వారా తెల్ల రేషన్ కార్డుదారులకు అందిస్తున్నామని, ప్రజలకు మేలు చేసేలా పౌర సరఫరాల శాఖ



ఏర్పాటుచేసినస్టాల్నుప్రజలువినియోగించుకోవాలని ఆర్డిఓ పద్మావతి అన్నారు.
పేద ప్రజలకు ఉపయోగపడేలా సివిల్ సప్లై మంత్రి నాదెండ్ల మనోహర్ రాష్ట్రంలోని ప్రతి రైతు బజార్లో సబ్సిడీ ధరలకే నాణ్యమైన సరుకుల విక్రయ స్టాల్స్ ఏర్పాటు చేయడం మంచి కార్యక్రమం అని ఎన్డీఏ కుటమి నాయకులు అన్నారు.
గత ఐదేళ్లలో వైకాపా ప్రభుత్వం.... నాసిరకం బియ్యం తప్ప రైతు బజార్ల ద్వారా ప్రజలకు అందించింది ఏమీ లేదని నాయకులు ఎద్దేవా చేశారు....గతంలో టిడిపి ప్రభుత్వం ఇచ్చినట్లుగానే భవిష్యత్తులో రైతు బజార్ల ద్వారా మరిన్ని నిత్యవసర సరుకులను ప్రజలకు అందించేలా సీఎం చంద్రబాబుచర్యలుతీసుకుంటారని ఈ సందర్భంగా నాయకులు అన్నారు.
ఈ కార్యక్రమంలో సీనియర్ టిడిపి నాయకులు పిన్నమనేని బాబ్జి, గుడివాడ జనసేన పార్టీ ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, గుడివాడ పట్టణ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, రూరల్ మండల అధ్యక్షుడు వాసే మురళి,ఎమ్మార్వో ఆంజనేయులు, సివిల్ సప్లై డీ.టీ రంగారావు, ఎలక్షన్ డి.టీ నూకరాజు,రైతు బజార్ ఈవో శ్రీకాంత్, ఆర్.ఐ నాగబాబు, టిడిపి నాయకులు కామేపల్లి తులసిబాబు, లింగం ప్రసాద్,కడియాల, జనసేన నాయకుడు వద్దాది త్రినాథ్, పలువురు రైతులు, కొనుగోలుదారులు దారులు పాల్గొన్నారు.

# రైతుల భూ సమస్యలను తక్షణమే పరిష్కరించాలి -సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యులు తోట రామాంజనేయులు

బోనకల్, ఖమ్మం జిల్లా,
జనసముద్రం న్యూస్, జూలై 12 :
మండలంలోని రైతుల భూ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాం జనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలకేంద్రంలోనిసిపిఐ కార్యాలయంలో సిపిఐ మండల కార్యవర్గ సమావేశం ఆకెన పవన్ అధ్యక్షతన గురువారం నిర్వహించారు.

**ఈసందర్భంగారామాంజనేయులు మాట్లాడుతూ...**

తెలంగాణ రాష్ట్రం అవతరించిన తర్వాత తెలంగాణ లో గత పది సంవత్సరాలు పరిపాలించిన బారాస ప్రభుత్వం భూములకు సంబంధించి ధరణి అనే కొత్త విధానాన్ని తీసుకువచ్చిందన్నారు. ధరణి విధానంతో నాటి నుండి నేటి వరకు అనేకమంది రైతులు ఇబ్బందులకుగురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ప్రభుత్వం నూరినా భూసమస్యలు మాత్రం తీరలేదన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) మండల సమితిగా మేము అన్ని




గ్రామాలల్లోని భూసమస్యలను తెలుసుకోవడం జరిగిందన్నారు. ఇప్పటికీ 70 శాతం భూసమస్య పరిష్కారం కాలేదంటే సమస్య ఎంత జఠిలంగా ఉందో అర్థమౌవుతుందని పేర్కొన్నారు. ధరణి సమస్యతోపాటు వివిధ గ్రామాల్లో రైతులకు రైతులకు మధ్య, రైతులకు ప్రభుత్వానికి మధ్య, రైతులకు ఇరిగేషన్ శాఖకు మధ్య, చారులు చెరువుల విషయంలో ఎన్నోసమస్యలు ఉన్నాయన్నారు. కొత్తగా ఏర్పడిన ప్రజాప్రభుత్వానికి ఈ సమస్యలు పరిష్కరించాలని ఉద్దేశ్యంతో సమస్యలన్నీ ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకురావాలన్న ఉద్దేశ్యంతో భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) ఈ నెల 15న తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహిస్తుం దన్నారు. మండలంలోని వివిధ గ్రామాలలో ధరణి విషయంలో, చారుల, నీటి విషయం లో తదితర సమస్యలతో బాధపడుతున్న రైతులు పార్టీలకతీతంగా ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. ఈ ధర్నాలో సిపిఐ నాయకులు, శాఖ కార్యదర్శులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున్న పాల్గొన్ని ధర్నాను విజయవంతం చేయగలరని కోరారు. ఈసమావేశం లోసిపిఐ జిల్లా సమితి సభ్యులు తూము రోషన్ కుమార్, సిపిఐ మండల కార్యదర్శి యంగల అనందరావు. సిపిఐ నాయకులు పారుపల్లి నరసింహరావు, ఏనుగురవికుమార్. బుర్రినాగేశ్వరరావు, ఏలూరి పూర్ణచంద్, బొడ్డుపల్లి వెంకటేశ్వర్లు, బెజవాడ నరేష్, యంగల పెద్దరమేష్, బోళ్ల ప్రసాదరావు, మరీదు ఈశ్వరమ్మ, తోటపల్లి సునీత తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉచిత ఇసుక పాలసీతో సామాన్యులకు భారీ ఊరట - ఇసుకాసురులు నుంచి ప్రజలకు విముక్తి లభించింది" : దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్

జనసముద్రం న్యూస్
ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ జులై 11
పెదపాడు మండలం వట్లూరులో జరిగిన కార్యక్రమంలో ప్రభుత్వ ఉచిత ఇసుక విధానాన్ని దెందులూరు నియోజకవర్గంలో లాంఛనంగా ప్రారంభించిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ – స్వయంగా ఇసుక ట్రాక్టర్ తోలిన చింతమనేని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల చిత్రపటానికి దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పాలాభిషేకం : గత వైసిపి పాలనలో ఎన్నో ఇబ్బందులు పడిన సామాన్య ప్రజలకు ఇసుకాసురుల నుంచి విముక్తి కల్పిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ఉచిత ఇసుక విధానం వల్ల ప్రజలకు భారీ ఓరట లభించిందని, పేదల సొంతింటి కల సాకారం కానుందని,నిర్మాణరంగాలుపురోగమిస్తాయని,అనేక మందిప్రత్యక్షంగాపరోక్షంగాఉపాధిపొందనున్నారనీ దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు..
పెదపాడు మండలం వట్లూరు గ్రామం లో జరిగిన కార్యక్రమంలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ముఖ్య అతిథిగా పాల్గొని, ప్రభుత్వ ఉచిత ఇసుక విధానాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ముందుగా గ్రామం లోని ఎన్టీయార్ విగ్రహానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించిన చింతమనేని ప్రభాకర్ ఉచిత ఇసుక విధానాన్ని అమలులోకి తెచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల చిత్రపటానికి పాలాభిషేకం చేసారు. అనంతరం ఇసుక ట్రాక్టర్ ను స్వయంగా నడిపిన



ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ నియోజకవర్గంలో ఉచితఇసుకవిధానాన్నిలాంఛనంగాప్రారంభించారు. .రాష్ట్రంలో ఉచిత ఇసుక పాలసీ అమల్లోకి వచ్చిన సందర్భంగా సామాన్య ప్రజలు, భవన నిర్మాణ కార్మికులు హర్షం వ్యక్తం చేసారని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు.
ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఒక్కోటిగా అధికారంలోకి వచ్చిన నెలలోపే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు అమలు చేయటం పేదల సంక్షేమం పట్ల వారికున్న చిత్తశుద్ధికి నిదర్శనం అని చింతమనేని అన్నారు. ప్రభుత్వం ఉచిత ఇసుక పాలసీ అమలు చేస్తూ జీవో నెం. 43 విడుదల చేయడం బడుగు బహీన వర్గాల అభ్యున్నతికి ,రాష్ట్ర ప్రగతికి బాటలు వేస్తుందని అన్నారు. నాణ్యమైన ఇసుక ప్రజలకు అందుబాటులో ఉంచాలన్నదే కూటమి ప్రభుత్వ ధ్యేయమని అన్నారు .గతంలో ఇసుక మాఫియా తో జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం కోట్లు కొల్లగొట్టారని అన్నారు .గత ప్రభుత్వంలో ఒక్క ఇసుక కుంభకోణంలోనే 50 వేల కోట్లకు పైగా జగన్ దోచుకొన్నారని అన్నారు .గృహ నిర్మాణ శాఖకు సరఫరాల పేరుతో 98 లక్షల టన్నుల ఇసుకను జగన్ అండ్ కో మింగేశారనీ, గత ప్రభుత్వంలో సామాన్యులు ఇల్లు కొట్టుకోవడానికి సుమారు 5 లక్షలు అయితే అందులో దాదాపు 3 లక్షలు ఇసుక కొనడానికే ఖర్చు పెట్టాల్సిన పరిస్థితి ఉండేదన్నారు. అక్రమ ఇసుక తవ్వకాలను నిరోదిస్తూ రాష్ట్ర ప్రజల ప్రగతీ ధ్యేయంగా ఈ పాలసీ రూపొందించారన్నారు .దీనిపై నిరంతరం విజిలెన్సు పర్యవేక్షణ ఉంటుందన్నారు. జిల్లాల స్థాయిగా ఇసుక కమిటీలు ఏర్పాటు చేసి కలెక్టర్ ,జాయింట్ కలెక్టర్ ,ఆర్డివో ,మైనింగ్ అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ పారదర్శకంగా పేదలకు అందిచడం కూటమి ప్రభుత్వ ముఖ్య లక్ష్యం అని తెలిపారు.

# పిన్నమనేని సిద్ధార్థ చిన్న అవుటుపల్లి హాస్పటల్ వారి ఆధ్వర్యంలో ప్రజలకు వైద్యం

జనసముద్రం న్యూస్
గుడివాడ ప్రతినిధి సుబ్రహ్మణ్యం. జులై. 11. పిన్నమనేని సిద్ధార్థ చిన్న అవుటుపల్లి హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో పేద ప్రజలు నివసించే 11 వార్డు కవులూరి కళ్యాణమండపం నందు మెగా మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ మెగా మెడికల్ క్యాంపు ద్వారా పలు రకాల ఆరోగ్య సమస్యలతో పాటు దంత సమస్యలు ఉన్నవారికి ఉచిత వైద్యం అందించడం జరుగుతుందని ఇటువంటి సేవా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న హాస్పటల్ కు ఈ ప్రాంత ప్రజల తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు



11th టీడీపీ ఇంచార్జి సయ్యద్ జబిన్ తెలిపారు. చిన్న అవుటుపల్లి వరకు వెళ్లి వైద్యం తీసుకోలేని వృద్ధులు పేద ప్రజలు ఇక్కడికి వచ్చి వైద్యం తీసుకొని వీరి సూచనల మేరకు హాస్పిటల్ కి వెళ్తే తగు వైద్యం తక్కువ ఖరీదు లోనే చేయించుకునే వెసులుబాటు కూడా ఉంటుందని ఈ అవకాశాన్ని ఈ ప్రాంత ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని టీడీపీ సీనియర్ నాయకులు షేక్ ఇబ్రహీం తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో కరిముల్లా జాబి, బాజని, డాక్టరు భార్గవి, ఆఫ్రీన్ బి డి ఎస్ ఎన్నారై. స్టూడెంట్ వరుణ్, దివ్య, డాక్టరు తేజస్విని , అస్మా, నూర్జహాన్, సయ్యద్ మోబీన్, రబ్బానీ, షరీఫ్, నూరు, అబ్దుల్ సత్తార్ తదితరులు పాల్గొన్నారు.

# పరిశ్రమల అభివృద్ధి, విస్తరణకు తొలి ప్రాధాన్యత

♦ పారిశ్రామికాభివృద్ధి ఆకాంక్షించే ఫ్రెండ్లీ ప్రభుత్వం మాది ♦ రాష్ట్ర సమాచార,గృహా నిర్మాణశాఖల మంత్రి కొలుసు పార్థసారధి
♦ పరిశ్రమలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించే దిశగా సమావేశం ఏర్పాటుచేసిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ను అభినందించిన మంత్రి
♦ తమ సమస్యల పరిష్కారానికి సమావేశం నిర్వహణపై హర్షం వ్యక్తం చేసిన పలువురు పారిశ్రామికవేత్తలు





జనసముద్రం న్యూస్
ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ జులై 11

రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు తమ ప్రభుత్వం స్నేహపూరిత వాతావరణంలో చేయూత అందిస్తుందని రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖా మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు.

స్థానిక కలెక్టరేట్ లోని గోదావరి సమావేశపు హాలులో గురువారం జిల్లా స్థాయి పారిశ్రామిక, పర్యావరణ, కార్మిక భద్రతలపై ఏర్పాటుచేసిన సమీక్షా సమావేశం ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో మంత్రి పార్థసారథి ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ రాష్ట్రంలోవ్యవసాయరంగంతోపాటుపారిశ్రామికంగా అభివృద్ధి సాధించినప్పుడే రాష్ట్రం అభివృద్ధి పథంలోపయనిస్తుందన్నారు.ఔత్సాహికపారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించడం, పరిశ్రమల అభివృద్ధి, విస్తరణకు తమ ప్రభుత్వం తొలి ప్రాధాన్యత ఇస్తుందన్నారు.

గత ప్రభుత్వం తీసుకున్న అస్తవ్యస్త నిర్ణయాల కారణంగా రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధి కుంటుపడిందని, అటువంటి వాతావరణాన్ని సరిదిద్ది,పారిశ్రామికవేత్తల సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించే దిశగా సమావేశంను నిర్వహించడం జరిగిందన్నారు.

ఇందుకు కృషిచేసిన ఏలూరు ఎంపీ పుట్టా మహెష్ ను మంత్రి అభినందించారు. సమావేశంలో పారిశ్రామికవేత్తలు తెలియజేసిన సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, పరిశ్రమల శాఖ మంత్రి పరిష్కరించే దిశగా కృషిచేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. రాష్ట్రంలో ప్రస్తుతంపరిశ్రమలను ఏర్పాటుచేసేందుకు అనువైన వాతావరణం ఉండడంతో దేశ ,రాష్ట్రవ్యాప్తంగా పలువురుపారిశ్రామికవేత్తలు రాష్ట్రంలో పరిశ్రమలు ఏర్పాటుకు క్యూ కడుతున్నారని, ఇది రాష్ట్రాభివృద్ధికి శుభపరిణామన్నారు.

సమావేశంలో పారిశ్రామికవేత్తలు తెలియజేసిన సమస్యలకు పరిష్కార మార్గం చూపే దిశగా సంబంధిత అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని మంత్రి సూచించారు.

ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలోని ఎంతోమంది పారిశ్రామికవేత్తలుతమసమస్యలుపరిష్కరించవలసిందిగా తనను కలిసి కోరారని, జిల్లాలో గత 5సంవత్సరాలకాలంలోపారిశ్రామికవేత్తల సమస్యలను గత ప్రభుత్వం పట్టించుకోలేదని అయితే తాము కొత్త పరిశ్రమల ఏర్పాటు, విస్తరణకుఅవసరమైనవిషయాలుతెలుసుకునేందుకు, పారిశ్రామికవేత్తలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేదిశగా ఏర్పాటుచేసిన తొలిసమావేశమన్నారు.

జిల్లాలోపారిశ్రామికవేత్తలసమస్యలనుపరిష్కరించడం ద్వారా కొత్త పరిశ్రమలు ఏర్పాటుచేసేందుకు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ఆహ్వానం పలుకుతున్నామన్నారు. పరిశ్రమలు స్థాపించే వారికి ప్రభుత్వం అన్నివిధాలా అండగా ఉంటుందని, ప్రభుత్వం అందించే ప్రోత్సాహంతో జిల్లాలో మరిన్ని పరిశ్రమ ఏర్పాటుతో పాటు ప్రస్తుతం ఉన్న పరిశ్రమలు విస్తరణకు వీలు కలుగుతుందన్నారు.

కొత్తగా పరిశ్రమల ఏర్పాటుకు, పరిశ్రమల విస్తరణకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామన్నారు. జిల్లాలో పరిశ్రమలు స్థాపించే వారు తమ పరిశ్రమలలో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు అందించాలని కోరారు. కొల్లేరు అభయారణ్యం పరిధిని 5 నుండి 3వ కాంటూర్ కు తగ్గించవలసిందిగా కోరుతూ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందని, 5వ కాంటూర్ నుండి 3 కాంటూర్ పరిధిలో 10 కిలోమీటర్ల పరిధిని 'గ్రీన్ జోన్' గా ప్రకటించి కాలుష్యరహిత పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వాన్ని కోరడం జరిగిందన్నారు. స్థానిక పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా యువతకు ఉపాధి కల్పించే దిశగా స్వల్పకాలిక నైపుణ్యాభివృద్ధిలో శిక్షణ అందించాలన్నారు. జిల్లాలో రానున్న సెప్టెంబర్ నుండి ప్రతీ వారం 'జాబ్ మేళా' లు నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు.

జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో పరిశ్రమలు స్థాపించడానికి ముందుకు వచ్చే ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు సింగల్ విండో పథకంలో నిర్దేశించిన సమయంలో సంబంధిత శాఖల ద్వారా అనుమతులు జారీ చేయడం జరుగుతుందన్నారు. పారిశ్రామికవేత్తలు తమ సమస్యలను లిఖితపూర్వకంగా అందిస్తే, రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఏలూరు జిల్లా రాజధాని సమీపంలో ఉన్నందున పరిశ్రమల ఏర్పాటుకు ఏలూరు జిల్లా అనువైనదిగా కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు వచ్చే పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వ నిబంధనల ననుసరించి నూరు శాతం అన్నివిధాలా సహకరిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు.

కైకలూరు శాసనసభ్యులు డా. కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లాలో పారిశ్రామికాభివృద్ధికి తొలి అడుగు పడిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో ఉద్యోగ అవకాశాలు లేక యువత ఉద్యోగ అవకాశాలు కోసం ఇతర రాష్ట్రాలకు వెళ్లేవారని, అటువంటి పరిస్థితిని మార్చి మన రాష్ట్రంలోవారికిఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు పెద్దఎత్తున పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నదన్నారు.

ఇది శుభపరిణామమన్నారు. మన రాష్ట్రం నుండి 64 వేల కోట్ల రూపాయల విలువైన ఆక్వా ఉత్పత్తులు ఎగుమతులు జరుగుతున్నయన్నారు. కార్పొరేట్ సామజిక బాధ్యత లో భాగంగా పారిశ్రామికవేత్తలు నిర్దేశించిన మేరకు ప్రజలకు అవసరమైన త్రాగునీరు, రోడ్ల అభివృద్ధి, తదితర సామజిక సేవలకు సహకరించాలన్నారు.

చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ పరిశ్రమల పరిసరాలలో రోడ్లు, తదితర మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వ,ప్రైవేట్ భాగస్వామ్యంలోపనులుచేపట్టేందుకు పారిశ్రామిక వేత్తలు ముందుకు రావాలన్నారు.

పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు మాట్లాడుతూ పోలవరం వెనుకబడిన గిరిజన ప్రాంతమని, తమ ప్రాంతంలో పరిశ్రమలు స్థాపించి గిరిజన ప్రజలకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు.

**సమావేశంలో పలు పారిశ్రామికవేత్తలు తమ సమస్యలను తెలియజేసారు.**

భీమడోలు సమీపంలోని అంబార్ పేటలోని లిక్సిల్ ఇండియా సానిటరీ వేర్ కంపెనీ ప్రతినిధి లోకేష్ మాట్లాడుతూ తమ పరిశ్రమకు వచ్చే దారిలో రోడ్లు అద్వాన్న పరిస్థితిలో ఉన్నాయన్నారు. తమ పరిశ్రమను మరింత విస్తరించే ఆలోచనలో యాజమాన్యం ఉన్నందున, రహదారి అభివృద్ధికి చర్యలు తీసుకుంటే తమ వంతు సహకారాన్ని అందిస్తామన్నారు. ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన ఉచిత ఇసుక విధానాన్ని స్వాగతిస్తున్నామని, తమ పరిశ్రమకు కావలసిన ముడిసరుకు ఐన 'సిలికాన్ సాండ్' కొరత ఉందని, ఈసమస్యపరిష్కరించేందుకుఈసమావేశంఉపయోగపడుతుందని ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. స్థానిక ఐ.టి.ఐ లో సిరామిక్ పరిశ్రమకు సంబంధించి ప్రత్యేక కోర్స్ ను ప్రవేశపెడితే, స్థానికులకు తమ పరిశ్రమలలో ఉద్యోగ అవకాశాలకు వీలు ఉంటుందన్నారు.

గోద్రెజ్ ఆగ్రో వెట్ పరిశ్రమ ప్రతినిధి చౌదరి మరియు ఎస్.ఆర్. సీడ్స్ ప్రతినిధి వెంకటరావులతో పాటు పలువురు పారిశ్రామిక వేత్తలు మాట్లాడుతూ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఆక్ట్ ప్రకారం వసూలు చేస్తున్న 1 శాతం సెస్సు ను, కేవలం పరిశ్రమలో పూర్తి పెట్టుబడిపై కాకుండా, పరిశ్రమలో భవన నిర్మాణాల పెట్టుబడి వరకే సెస్సును పరిమితం చేయాలనీ సూచించారు. పరిశ్రమలకు అవసరమైన విద్యుత్ ను నాణ్యతతో ఎటువంటి అంతరాయం లేకుండా అందించాలని కోరారు. ఈ విషయంపై మంత్రి స్పందిస్తూ సెస్సు విషయం రాష్ట్ర ముఖ్యమంత్రి, పరిశ్రమల శాఖ మంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారమయ్యేలా చూస్తామని, విద్యుత్ సరఫరాపై ఇప్పటికే ముఖ్యమంత్రిసదరు విద్యుత్ సరఫరా అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారన్నారు.

రుద్రా ఇండస్ట్రీస్ గోపాలకృష్ణా రెడ్డి మాట్లాడుతూ 2022 వరకు 0. 6 డ్యూటీ చార్జెస్ నేరుగా 1 శాతానికి పెంచారని, దానిని తగ్గించాలని కోరారు. తమ పరిశ్రమకు ప్రస్తుతం ఉన్న 4 మెగా వాట్ల ట్రాన్స్ఫర్మర్ ను 8 మెగా వాట్ల ట్రాన్సఫార్మగా మార్చాలని కోరారు.

సమావేశంలో శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి), పత్సమట్ల ధర్మరాజు, డిఆర్ఓ డి. పుష్పమణి, ఆర్డీఓ లు ఎన్ .ఎస్.కె. ఖాజావలి , కె. అద్దయ్య , వై. భవానీశంకరి, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ వి. ఆదిశేషు, కాలుష్యనియంత్రణమండలిఈఈ వెంకటేశ్వరరావు, డిప్యూటీ ఇన్స్పెక్టర్ అఫ్ ఫ్యాక్టరీస్ ఆర్. త్రినాధరావు, కార్మిక శాఖ ఉప కమీషనర్ పి . శ్రీనివాస్, ఏపిఐఐసి జోనల్ మేనేజర్ కె.బాబ్జి, ఉద్యానవనాలు శాఖ డిడి రామ్మోహన్, డిపిఓ తూతిక శ్రీనివాస్ విశ్వనాధ్, జిల్లాలోని వివిధ పరిశ్రమలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు.

# నూతన చట్టాలపై బాలికలు అవగాహన కలిగి ఉండాలి: సిడిపిఓ సిహెచ్ భారతి



జనసముద్రం న్యూస్ (దొనకొండ ప్రతినిధి)

ప్రతి ఒక్క విద్యార్థిని నూతన చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని దర్శి సిడిపిఓ సిహెచ్ భారతి పేర్కొన్నారు. గురువారం దర్శి ఏపీ మోడల్ స్కూల్. కస్తూరిబా గాంధీ పాఠశాలలో విద్యార్థినులతో ఏర్పాటుచేసిన మిషన్ శక్తి సంకల్పు లో భాగంగా ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.

**ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ**

ప్రతి ఒక్క బాలిక మంచి జ్ఞానముతో మెలగాలని బాల్య వివాహాల పట్ల అప్రమత్తంగా ఉండాలని. బాగా చదువుకొని మీరు ఏమైతే కావాలని అనుకుంటున్నారో అవి సాధించే దిశగా ప్రతి ఒక్క విద్యార్థిని ముందుకు రావాలన్నారు. ప్రతి ఒక్కరు కూడా నూతన చట్టాలపై అవగాహన కలిగి వాటిని ఉపయోగించుకునే దిశగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు కే అనురాధ. జ్యోతి. రమా. అడ్వకేట్ మనోహర్ అమ్మ. ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్. కస్తూరిబా గాంధీ స్కూల్ ప్రిన్సిపాల్. అంగన్వాడి కార్యకర్తలు పుష్పాల బాలమ్మ. పార్వతి. లక్ష్మీ లు తదితరులు పాల్గొన్నారు.

# నూతి శ్రీకాంత్ గౌడ్ ను కలిసిన గూడూరు నిఖిల్ రెడ్డి



యాదాద్రి భువనగిరి జిల్లా జూలై.11,
భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ బీబీనగర్:

తెలంగాణ రాష్ట్ర బీసీ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన నూతి శ్రీకాంత్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గూడూరు నిఖిల్ రెడ్డి తదితరులు.

# ఆరెకులస్తులను ఆదుకోరా..?మోటె చిరంజీవి

## రాష్ట్ర అధ్యక్షులు ఆరెకుల విద్యావంతుల వేదిక



ఎల్కతుర్తి జులై 11 జనసముద్రం న్యూస్

ఆరెఅంటే ఉర్దూ భాషలో వచ్చినవారు అని అర్థం.అవిభాజ్య హైదరాబాద్ రాజ్యంలో ప్రస్తుతం మహారాష్ట్రలోని మరాట్వాడ ప్రాంతం తో పాటు, కర్ణాటక రాష్ట్రంలోని ఈశాన్య జిల్లాలైన బీదర్, రాయచూర్, బీజాపూర్, యాద్గిర్ వంటి ప్రాంతాలు అంతర్భాగంగా ఉండేవి.అప్పట్లో నిజాం తన పాలనపరమైన అవసరాలకు మరాఠీ సామాజిక వర్గానికి చెందిన వారిని పాటిల్స్ గా,పట్వారిలుగా,పోలీస్ పటేల్స్ గా నియమించుకునేవారు.కాలక్రమేణా వీరు అంతరించిపోవడం జరిగింది.చాలామంది ఆరె కులస్తులను ఆరె పటేల్ అని సంబోధించేవారు.ఆరె కులస్తులు వారి కుటుంబాలను పోషించుకోవడానికి ప్రధానంగా వ్యవసాయం చేసుకునే జీవనం సాగిస్తారు.వీరు మహారాష్ట్ర, కర్ణాటక,తెలంగాణ,ఆంధ్ర ప్రదేశ్ లలో నివసిస్తున్నారు.

ఆర్థికంగా, రాజకీయంగా, విద్యాపరంగా,సామాజికపరంగా అన్ని రంగాలలో వెనుకబడి ఉన్న కులాలలో మరింత వెనుకబడిన కులం ఆరె కులం.తెలంగాణ రాష్ట్రంలో ఉన్న దాదాపు పది లక్షలకు పైచిలుకుగా వున్న ఆరె కులస్తులను గత పాలకులు నిర్లక్ష్యం చేశారు.స్వాతంత్రం సిద్ధించి 76 ఏళ్లు కావస్తున్న ఆరె కులస్తులను చట్టసభలలో అనగా శాసనసభ, శాసనమండలి, పార్లమెంటులలో ఇప్పటివరకు అవకాశం రాలేదు.ఆరె కులస్తులను రాజకీయ పార్టీలు కార్యకర్తలు గానే చూస్తున్నారు తప్ప, ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం కల్పించడం లేదు. ఆరె కులస్తులు సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పిటిసి వరకు మాత్రమే పరిమితం అవుతున్నారు.ఆ పై స్థాయిలలో పదవులు పొందలేదు.గత బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో ఆరె కులస్తులను గుర్తించి రెండు కార్పొరేషన్ చైర్మన్ లు,ఒక కమిషన్ చైర్మన్ మాత్రమే ఇచ్చారు.తెలంగాణ రాష్ట్రంలో సుమారు 5 లక్షల వరకు ఓటర్లు ఉన్నటువంటి ఆరె కులస్తులను గుర్తించి ప్రస్తుత ప్రభుత్వం ఆరె కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఆరె కులస్తులు డిమాండ్ చేస్తున్నారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆరె కులస్తులు ఉన్నప్పటికీ ఎక్కువగా 23 జిల్లాల్లో ఉన్నారు.ఆయా నియోజకవర్గాలలో పోటీ చేసేటువంటి శాసనసభ్యుల గెలుపు,ఓటములను శాసించే దిశగా కూడా ఆరె కులస్తులు ఉన్నారంటే అతిశయోక్తి కాదు.

ఆరె కులస్తులు వ్యవసాయం చేస్తూ వారి యొక్క జీవనాన్ని గడుపుతున్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని కులవృత్తులను ప్రోత్సహిస్తున్నది. చాకలి,మంగలి వారికి ఉచిత విద్యుత్తు,గౌడ కులస్తులకు పింఛన్లు,చెట్టుపై నుండి పడిపోతే ఎక్స్గ్రేషియా, వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నటువంటి రైతులకు రైతు భరోసా,రైతు బీమా మొదలైన అనేక పథకాలను అమలు చేస్తుంది. ఇలా తరతరాలుగావ్యవసాయంపైనే ఆధారపడుతూ,వ్యవసాయం చేస్తూ, ఇంట్లో పిల్లలను చదువుపించి ప్రయోజకుల్ని చేస్తూన్నారు.ఆరె కులంలోని విద్యార్థులంతా ఇప్పుడిప్పుడే ఉన్నత చదువులు చదువుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఆరె కులస్తులకు బి సి –డి సర్టిఫికెట్ ఇస్తున్నారు కానీ, కేంద్రంలోఇంకాఓబీసీజాబితాలో చేర్చనందున ఇప్పుడిప్పుడే చదువుతున్నటువంటి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు రాక అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా ఆరె కులస్తులను ఓబీసీ జాబితాలో త్వరగా చేర్చేందుకు కృషి చేయాలని ఆరె కులస్తులు కోరుకుంటున్నారు. ఓబీసీ సర్టిఫికెట్ కోసం ఆరె కుల సంక్షేమ సంఘం నాయకులు గత 10 సంవత్సరాల నుండి తీవ్రంగా కృషి చేస్తున్నారు.

ఇలా వ్యవసాయంతో గిట్టుబాటు ధర లేక, వ్యవసాయంనే నమ్ముకుని వ్యవసాయం చేస్తున్నటువంటి ఆరె కులస్తులను, చదువుతున్నటువంటి యువతను ప్రభుత్వం ఆదుకునే దిశగా ప్రయత్నం చేయాలి. ఉద్యోగ, ఉపాధి అవకాశాలను మెండుగా కల్పించాలి.చత్రపతి శివాజీ మహారాజును దైవంగా భావించే ఆరె కులస్తులను గుర్తించాలి. అందుకే తెలంగాణ రాష్ట్రంలో ఆరె కులస్తుల జనాభా ఎక్కువగా ఉంటుంది.వారి అభివృద్ధి కోసం రూ.500 కోట్లతో ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేసి వారిని ఆదుకోవాలి.







Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram